ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

ఉదయం ★ ★

Regd.A-369

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

110863

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానికంగా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు. 28-00	28-00	35-20
అర్ధ సంవత్సరానికి	రు. 12-00	15-00	18-60
మూడు నెలలకు	రు. 6-25	8-00	9-80

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజువల్ 99 అం॥ వరకు కాలం అం॥ 13	4-00
కంట్రాక్టు 100 అం॥ 12 నెలలకు	„ 8-00
కంపెనీల టెండర్లు. కోర్టునోటీసులు	„ 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	„ 4-00

సంపుటి 4 : సంచిక 185 * సికింద్రాబాద్ 8-4-1964 బుధవారం * 4 పేజీలు : 7 నయా పైసలు

ఎజెండాపై భారత, పాకిస్తాన్ హోమ్ మంత్రుల అంగీకారం

రెండు కమిటీలుగా ఏర్పడి నేడు చర్చల కొనసాగింపు

ఉభయదేశాలమధ్య సుహృద్భావం, స్నేహం పెంపొందాలని నందా, హబీబుల్లా ఆకాంక్ష

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

భారత పాకిస్తాన్ దేశాలు రెంటిలోను మత సామరస్యాన్ని సాధించే ఉద్దేశంతో నేడిక్కడ ప్రారంభమైన ఉభయదేశాల హోమ్ మంత్రుల సమావేశం మూడు అంశాలు కల ఎజెండాపై అంగీకారానికి వచ్చినట్టు తెలుస్తున్నది.

మత సామరస్యాన్ని పునరుద్ధరించడం ఉభయదేశాలలో మైనారిటీలకు భద్రత ఆత్మవిశ్వాసం కల్పించడం, ఒక దేశం నుండి మరో దేశానికి వలసలు, శరణార్థులు తరలింపులు, "భారతీయ ముస్లిముల గెంటివేత" అని పాకిస్తాన్ వర్ణిస్తున్న పాకిస్తానీ ముస్లిముల అక్రమ ప్రవేశాల నిరోధ సమస్యలపై చర్చ జరపవడానికి సమావేశం అంగీకరించినది.

మత సామరస్య పునరుద్ధరణపై చర్చకు ఒకటి, ఇతర రెండు సమస్యలపై చర్చకు మరొకటి రెండు కమిటీలుగా ఏర్పరచటానికి కూడా సమావేశం అంగీకరించినది.

నేడు కమిటీలసమావేశం

ఈ కమిటీలు రేపు ఉదయం సమావేశం ప్రారంభించి, రోజంతా ఈ సమస్యలపై చర్చలు జరుపుతాయి. సర్వసభ్య సమావేశం మళ్ళీ ఏప్రిల్ 9వ తేదీబాడు జరిగి ఈకమిటీల నివేదికలను చర్చించి సమస్యలను పరిశీలిస్తుంది.

తమ ప్రారంభోపన్యాసాలలో ఉభయదేశాల హోం మంత్రులుకూడా ఈసమావేశం జయావ జయాలపై నే ఉభయదేశాలమధ్య భవిష్యత్ సంబంధాలు ఆధారపడి ఉన్నాయని అంగీకరించారు.

ప్రారంభోపన్యాసాల తర్వాత మంత్రులిద్దరు కొందరు సహాయకులతో విడిగా సమావేశమై తమ తమ దృష్ట్యా సమస్యల పూర్వాపరాలను తెలుపుతూ ఉభయ మంత్రులు సాధారణ ప్రకటనలు చేయాలని అంగీకారానికి వచ్చారు.

నందా ప్రసంగం

తమ ప్రసంగంలో నందా మైనారిటీలకు భద్రతను విశ్వాసాన్ని కల్పించవలసిన అవసరానికి ఇండియాకు రాదలచిన వారికి తగు సౌకర్యాలుసమకూర్చవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

హబీబుల్లాఖాన్ తమ ప్రసంగంలో అస్సాం, తదితర సరిహద్దు ప్రాంతాలలో అక్రమంగా వచ్చి స్థిరపడినముస్లిం తొలగింపుపై తమ ప్రభుత్వ అభిప్రాయాలను వెల్లడించి మతసామరస్యసాధనకు తొలి చర్యగా వీరి తొలగింపును అపివేయాలని కోరినట్టు తెలుస్తున్నది. ఆయనప్రసంగంలో ఇదే ప్రధానాంశం.

నందా తమప్రసంగంలో ఈసమస్యను గురించి ప్రస్తావించనేలేదు.

మైనారిటీల రక్షణకు యంత్రాంగం

మైనారిటీల రక్షణ ఉభయ దేశాల హోం మంత్రుల ప్రత్యేక బాధ్యతఅనీ, ఈ బాధ్యత నిర్వహణకు ప్రత్యేక

(మిగతా 4వ పేజీలో)

భూటాన్ ప్రధాని మృతదేహం తింపునకు తరలింపు

గాంగ్‌టక్, ఏప్రిల్ 7

భూటాన్, ప్రధాన మంత్రి జిగ్మి డోర్జీ మృత దేహాన్ని తీసుకొని శవ దాహకళకటం నేడు పుంటో సోలింగ్ నుండి దేశ రాజధాని తింపునకు బయల్దేరినది. భారత రాజకీయాధికారి, సిక్కిం దర్బార్ సలహాదారు, భూటాన్ అధికారులు వెంట వస్తున్నారు. భూటాన్ మహారాజు ఏప్రిల్ 10 నాటికి కలకత్తా చేరుకొని తింపు బయల్దేరుతారు. ఆయన వచ్చిన తర్వాతే అంత్యక్రియలతేదీ నిర్ణయిస్తారు.

డోర్జీని హత్యచేసిన వ్యక్తి మిలిటరీ దుస్తులు వేసుకున్నాడట

గాంగ్‌టక్, ఏప్రిల్ 7 (పి.టి.ఐ)

భూటాన్ ప్రధాన మంత్రి శ్రీ జిగ్మీ డోర్జీని హత్యచేసిన వ్యక్తి భూటాన్ సైనిక దుస్తులు వేసుకున్నాడని ఇక్కడికి అనధికారికంగా వచ్చిన వార్తలు తెలుస్తున్నది.

[illegible] ఇంతమంది [illegible] తిరిగి పారిపోయారు. [illegible] ఉన్న ఒక [illegible] హంతకుడు వదలి [illegible]

పెద్దంపల్లిలో కొత్త గని

హైదరాబాద్, ఏప్రిల్ 7

సింగరేణి కాలరీస్ కంపెనీ వారు ఆదిలాబాద్ జిల్లా లక్సెట్టిపేటతాలూకా పెద్దంపల్లిలో కొత్త గనిని ప్రారంభించడానికి సంకల్పించారు.

మత కలహాలలో ప్రజా సోషలిస్టులకు జోక్యం

ముఖ్యమంత్రి ఆరోపణ

కారణంగా ఒరిస్సా అసెంబ్లీలో గలభా

భువనేశ్వర్ ఏప్రిల్ 7

రూర్కెలాలో ఇటీవల జరిగిన మత కల్లోలాలలో ప్రజా సోషలిస్టుపార్టీ, హిందూ మజ్దూర్ సభలకు ప్రమేయం కలదన్న ఆరోపణ విషయమై ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బీరేన్ మిశ్రా నేడు అసెంబ్లీలో ప్రకటించడంతో ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులకూ, కాంగ్రెసుపార్టీ సభ్యులకూ మధ్య తీవ్రమైన ఘర్షణ చెలరేగింది.

ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ప్రసన్నకుమార్ దాస్ సభాసభ్యుల గౌరవ మర్యాదల సమస్య లేవదీయగానే సభలో గలభా ప్రారంభమైనది.

ప్రభుత్వం నియమించిన సలహా సంఘంలో ప్రభుత్వం తన ఆరోపణను రుజువు చేయజాలకపోయిదని శ్రీ దాస్ అన్నారు.

ముఖ్య మంత్రి తప్పుడు ప్రకటన చేసి ఒక అఖిల భారత స్థాయిపార్టీపై దుష్ప్రచారం చేయడమేగాక సభను అపమార్గం పట్టించారని ఆయన చర్య కేవలం సభాధికారమేనని అన్నారు.

శరణార్థుల తాత్కాలిక వసతికై రాయపూర్ వద్ద మరో శిబిరం ఏర్పాటు

రాయపూర్, ఏప్రిల్ 7 (పి.టి.ఐ.)

దండకారణ్య ప్రాంతంలో పునరావాసం కల్పించేలోగా తూర్పుపాకిస్తాన్ నుండి వచ్చిన శరణార్థులకు తాత్కాలికంగా ఆశ్రయం కల్పించే నిమిత్తం రాయపూర్ జిల్లాలోని నవగామ్‌వద్ద తృతీయ శిబిరాన్ని వెలకొల్పారు. ఈ శిబిరంలో వాలుగు వేల కుటుంబాలకు వసతి కల్పిస్తారు.

శిక్షణ విమానం గంగానదిలో కూలిన సంఘటన

పాట్నా, ఏప్రిల్ 7 (పి.టి.ఐ)

బీహార్ వైయింగ్ క్లబ్‌కు చెందిన ఒక "చిప్‌మంక్" శిక్షణ విమానం నేటి ఉదయంబాణిఘాట్ కుసమీపంగా గంగా నదిలో కూలిపోయింది.

పోలీసులు, హోంగార్డులు, ఈతగాళ్లు కలిసి విమానం శిథిలాలను బైటికి తీసారు. శిక్షణపొందుతున్న విద్యార్థి నరేంద్ర ధారిసింగ్ కళేబరం కనిపించలేదు. నరేంద్ర ధారిసింగ్ పాట్నా కళాశాలలో చదువు కొంటున్నారు.

పేక్ అబ్దుల్లాకు పాకిస్తాన్ ఆహ్వానం

రావల్పిండి, ఏప్రిల్ 7

అధ్యక్షుడు అయూబ్‌తో చర్చలకు రావలసినదిగా షేక్ అబ్దుల్లాను పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జెడ్.ఎ. భుట్టో నిన్న ఆహ్వానించారు.

షేక్ అబ్దుల్లాకు పాకిస్తాన్ రావడం సాధ్యపడకపోతే తాను (భుట్టో) కాని పాక్ ప్రభుత్వ ప్రతినిధి మరెవ్వరైనా కాని ఆయనను ఇండియాతో సహా ఎక్కడైనా కలుసుకోడానికి సిద్ధమేనని భుట్టో అన్నారు.

అబ్దుల్లాకు ప్రయాణం, రాకపోకల విషయంలో సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుందని ఆయన అన్నారు.

అయితే షేక్ అబ్దుల్లాను కలుసుకోడానికి అయూబ్ ఇండియావెళ్లే అవకాశం ఉండదని ఆయన అన్నారు. భారతప్రభుత్వం అబ్దుల్లాకు పాకిస్తాన్ వెళ్ళడానికి అనుమతిని ఇవ్వాలని అన్నారు.

అబ్దుల్లా విడుదలానంతరం ఆయన నెహ్రూతో సమావేశం జరపవచ్చునన్న వార్తనుగురించి ప్రశ్నించగ ఆయన పైవిధంగా అన్నారు.

మైనారిటీల సమస్య వేరు

కాశ్మీర్ సమస్యను మైనారిటీల సమస్యను వేరుగా ఉంచాలని భుట్టో అన్నారు. కాశ్మీర్ సమస్య ప్రభావం ఉభయదేశాల మధ్య సంబంధాలపై చాలా ఉంటుందనీ అయినప్పటికి ఈ రెంటినీ విడదీసి, విడివిడిగా పరిష్కరించాలని అన్నారు.

నేడే అబ్దుల్లా విడుదల

నెహ్రూతో వద్దనుండి ఆహ్వానం వచ్చినట్టు ప్రకటన

జమ్మూ, ఏప్రిల్ 7 పి.టి.ఐ

ఢిల్లీ రావలసినదిగా ఆహ్వానిస్తూ, ప్రధాని నెహ్రూతో వద్దనుండి షేక్ మహమ్మద్ అబ్దుల్లాకు నేడు ఉదయం ఉత్తర వచ్చింది.

షేక్ అబ్దుల్లాకు సన్నిహితంగా ఉన్న కుమారి మృదుల పారభాయ్ నేటి పాయం తం ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో పై విషయం వెల్లడించారు. శ్రీ నెహ్రూతో లేఖకు ప్రత్యుత్తరం ఇంకా వ్రాయలేదని పేర్కొంటూ షేక్ అబ్దుల్లా అతిత్వరలో ఢిల్లీ వెళ్ళగలరని ఆమె చెప్పారు.

లేఖలో నివిషయాలు వెల్లడించాలేదు కాని, కాశ్మీర్ సమస్య పై శ్రీ నెహ్రూతో సంప్రతింపులు జరిపే నిమిత్తం షేక్ అబ్దుల్లా ఢిల్లీ వెళ్ళగలరని అధికార వర్గాలవారు అంటున్నారు.

ప్రత్యేక జైలునుండి షేక్ అబ్దుల్లాను రేపు ఉదయం విడుదల చేయగలరని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. రోజులు ఉన్న అనంతరం ఈ నెల 11వ తేదీ శ్రీనగర్‌కు బయలుదేరుతారు. మార్గంలో కొన్ని గ్రామాలు సందర్శించి, బహిరంగ సభలలో ప్రసంగిస్తారని. 15వ తేదీ నాటికి కాశ్మీర్‌లో ప్రవేశిస్తారని తెలుస్తున్నది.

బెల్లం, చక్కెర రవాణాపై నిషేధం తొలగింపు జరగదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

బెల్లం, చక్కెర రవాణాపై నిషేధాన్ని ఉపసంహరించుకునే ఆలోచనేమీలేదని ఆహారశాఖా మంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నేడు చెప్పారు.

లోక్ సభలో వచ్చిన అనేక అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ, నిషేధాన్ని తొలగించటం వల్ల రైతులకేమీ ఉపయోగం ఉండదనీ, పైగా దీనివల్ల దళారులు జాగువడకారని, అందు వల్ల నిషేధాన్ని తొలగించాలని ప్రభుత్వం ప్రతిపాదించటం లేదని, శ్రీ థామస్ చెప్పారు.

చెరకు పంటకాలాంతం వరకు నిషేధాన్ని తొలగించకూడదంటూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం పట్టుపట్టాలని శ్రీ ఎ.పి. జైన్ అడిగారు.

కేంద్ర ప్రభుత్వ అభిప్రాయంకూడా అదేనని శ్రీ థామస్ చెప్పారు.

ఏడుగురు పాకిస్తానీలకు కఠిన శిక్షలు

కరీంగంజ్, (అస్సాం), ఏప్రిల్ 7 (పి.టి.ఐ)

సక్రమమైన ప్రయాణపు అనుమతి పత్రాలు లేకుండా ఏడుగురు పాకిస్తాన్ ముస్లింలు కరీంగంజ్ తూర్పు పాకిస్తాన్ ద్వారా భారత దేశంలో ప్రవేశించినందుకు స్థానిక న్యాయస్థానం క్రిందటి వారాంతంలో ఒక సంవత్సరం నుండి నెల రోజుల వరకు కఠిన శిక్షలు విధించింది.

కాశ్మీర్‌లో సమితిదళాల పనులతనిఖీకి ఇనాలా రాల్ ఫ్రాంక్ కు

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్

ఐక్యరాజ్యసమితి ప్రత్యేక రాయబారి వ్యవహారాల సహాయ కార్యదర్శి రాల్ ఫ్రాంక్ కాశ్మీర్‌లో సమితి దళాలు జరుపుతున్న శాంతి స్థాపన కార్యక్రమాలను పరిశీలించడానికి ఏప్రిల్ మాసం మధ్య అక్కడికి వెళ్లుతారు.

లేఖలు డాంగే వ్రాసినవేనని వామపక్షం నిర్ధారణ

న్యూఢిల్లీ, ఏప్రిల్

భారత కమ్యూనిస్టు పార్టీ, గోని "వామపక్ష" వర్గానికి చెందిన ఎనిమిది మందిసభ్యులు నేడు గంటసేపు "డాంగే లేఖలనే" వాటిని పరిశీలించిన తర్వాత, అవి నూటికి నూరుపాళ్లు నిజమైనవేనన్న తమ దృఢ నమ్మకాని పునరుద్ఘాటించడంతో నేడు పార్టీ పరిస్థితిమరింత విషమించినది.

ఆ లేఖలలో ఒకదానిలో పార్టీ అధ్యక్షుడు డాంగే తనను జైలునుండి విడుదల చేస్తే ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి పనులు చేస్తానని ప్రతిపాదించినట్టు ఉన్నది.

వామపక్ష ప్రతినిధులు ఆ లేఖలు నిజమైనవేనని ప్రకటించగా, కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి వర్గం డాంగే కూడా అలి పోర్జరీలని అన్నారు.

నేడు విలేకరులతోమాట్లాడుతూ శ్రీ పి.సుందరయ్య" డాంగే స్వహస్తాక్షరాలతోఉన్న ఆలేఖలునిజమైనవేనని నాకు వెంటనే రెట్టింపు నమ్మకం కుదిరినదని "అన్నారు.

న్యూస్‌ప్రింట్ కోతను ఉపసంహరించే సూచన:

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 (పి. టి. ఐ)

పత్రికలకిచ్చే న్యూస్‌ప్రింట్ కాగితం కోటాలో ఇటీవల ప్రకటించిన 7 1/2 నుంచి 15 శాతం కోతను అమలు వరచక పోవచ్చునని తెలుస్తున్నది.

రేడియో సమాచార శాఖా మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ఈ వారం ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారితో 1964-65 సంవరపు న్యూస్‌ప్రింట్ కేటాయింపు విషయమైచర్చలు జరిపారు. పత్రికలనుంచి తీవ్రమైన విమర్శలు వచ్చిన దరిమిలా గత వారం ఒక విలేఖరుల గోష్ఠిలో కాని విషయం ఆర్థిక మంత్రితో చర్చిస్తానని, పత్రికలు పెద్దగా రెచ్చిపోనకుండా చూస్తానని హామీ యిచ్చారు.

ఈ చర్చల ఫలితంగా 1963—64 సంవత్సరపు న్యూస్‌ప్రింట్ పరిమాణాన్ని గత సంవత్సరం విధించిన 2 1/2 శాతం కోతలో అలాగే వుంచుతారని ఆశిస్తున్నారు.

పంజాబ్ హరిజనులపట్ల సానుభూతిగా శాసన సభ్యుల నిరశన దీక్ష

చండీగర్, ఏప్రిల్ 7 (పి.టి.ఐ)

పంజాబ్‌లో హరిజనులకు సాగు చేయడానికి భూములు ఇవ్వాలని కోరుతూ పంజాబ్‌కు చెందిన 50 మంది హరిజనులు ఢిల్లీలో రాజఘాట్ వద్ద జరుపుతున్న నిరశన వ్రతం పట్ల సానుభూతి సూచకంగా: పంజాబ్ శాసనసభ ప్రతిపక్ష సభ్యులు రేపు ఒక రోజు లాంఛనంగా నిరాహారదీక్ష జరపగలరని ప్రతిపక్ష నాయకుడు శ్రీ గుర్నామ్ సింగ్ నేడు విధాన సభలో ప్రకటించారు.

భూముల కేటాయింపునకు పంజాబ్ ప్రభుత్వ నిర్ణయం

హరిజనులకు గ్రామీణప్రాంతాలలో కాందిశీకుల వ్యవసాయ భూములను కేటాయించడానికి, ఈ భూములను తమ స్వాధీనంలోకి తెచ్చుకొనేనిమిత్తం అవసరమైన రుణాలు వారికి మంజూరు చేయడానికి పంజాబ్ ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

కాందిశీకుల భూములను వేలంలో విక్రయించే పద్ధతికి స్వస్తి చెప్పడానికి కూడా ప్రభుత్వం నిశ్చయించింది.

అలీజహీర్ రాజీనామా ఉపసంహరణ

లక్నో, ఏప్రిల్ 7

యు. పి న్యాయమంత్రి శ్రీ అలీ జహీర్ రాజీనామా కారణంగా ఏర్పడిన మంత్రివర్గ సంక్షోభం తిరిగి ఆయన తమ రాజీనామాను ఉపసంహరించుకోవడంతో తొలిగిపోయింది.

"తమకూ శ్రీ అలీజహీర్ కూ మధ్య కలిగిన విభేదాలిప్పుడు పరిష్కారమైనాయని శ్రీమతి సుచేత కృపలానీనేడు ప్రకటించారు.

తమ ఉభయులమధ్య విభేదాలకారణంగా శ్రీ జహీర్ ఏప్రిల్ 4వ తేదీన రాజీనామా సమర్పించారని ఆమె చెప్పారు. విభేదాలు పరిష్కారమైనందున ఆయన తమ రాజీనామాను ఉప సంహరించుకున్నారని ఆమె అన్నారు.

ధర్మవరం పంచాయతీ మునిసిపాలిటీగా ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 7

అనంతపురం జిల్లాలోని ధర్మవరం పంచాయతీ, గుట్టకిందపల్లి అనే శివారు గ్రామంలో కూడిన ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల ఒకటవ తేదీ నుంచి మునిసిపాలిటీగా ప్రకటించింది. ఈ మార్పున మునిసిపాలిటీకి 20 మంది కౌన్సిలర్లు వుంటారు.

పోర్చుగల్ వలసవిధానం పట్ల నిరసనగా ప్రపంచవాణిజ్య సభనుండి 40 దేశాల వాకౌట్

జెనీవా, ఏప్రిల్ 7 (ఎ. ఎప్. పి)

పోర్చుగల్ వలస విధానంపట్ల నిరసన తెలియజేసే నిమిత్తం ప్రపంచ వాణిజ్య మహాసభనుండి 40 దేశాల ప్రతినిధులు నేడు వాకౌట్ చేసారు.

కమ్యూనిస్టుదేశాలు,ఆఫ్రికాదేశాలు ఇండియాతోసహా అనేక ఆసియాదేశాలు క్యూబా ఈవాకౌట్‌లో పాల్గొన్నాయి

పోర్చుగీసు వాణిజ్యశాఖ మంత్రి ప్రసంగించడానికి వేదికపైకి రాగా ఈ వాకౌట్ జరిగింది.

సుమత్రాలో భూకంపం పెక్కుమందికి గాయాలు

జకార్తా, ఏప్రిల్ 7

సుమత్రా ఉత్తర దిశలోని మారుమూల ప్రాంతాలలో గత గురువారం నాడు భూకంపం వచ్చి పెక్కు దుకాణాలు, ఇళ్లు ధ్వంసమై కొన్ని వందల మంది గాయపడ్డారు.

క్రెమ్లిన్‌లోనే కృశ్చేవ్‌పై తిరుగుబాటుకు చైనీస్ యత్నాలు

లండన్, ఏప్రిల్ 7 (సఫేద్)

క్రెమ్లిన్‌లోనే కృశ్చేవ్‌పై తిరుగుబాటును ప్రేరేపించాలనీ చైనా తన్నించి విఫలమైనట్టు కమ్యూనిస్టు వ్యవహారాల నిపుణులు పేర్కొంటున్నారు.

పెకింగ్-మాస్కో పరస్పర దూషణం ఇటీవల మరీ తీవ్రం కావడానికి కారణమని యార్క్‌షైర్ పోస్టు ప్రఖ్యాత అభిప్రాయం.

కృశ్చేవ్ నవదపీఠ్రమనిగాచేయవలదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీకి చైనీస్ నాయకులు ఇటీవల చేసిన విజ్ఞప్తి తిరుగుబాటు ప్రారంభించ వలసిందన్న సంకేతమని ఆయన అంటున్నారు.

[illegible]యులను, వారిని సమర్థించే మోలోటోవ్ గ్రూప్"ను దుయ్యబడుతూ శ్రీ [illegible] గత ఫిబ్రవరిలో చేసిన ప్రసంగాన్ని పెకింగు నాయకులకు సమాధానంగా 'పవాదా' ప్రకటించింది.

సోవియట్ నాయకత్వంలోను, సోవియట్ కూటమి కమ్యూనిస్టు పార్టీలలోను కృషి వ్యక్తిరేక శక్తుల బలాన్ని తగ్గించి తోసివుచ్చడానికి వీలులేదు. [illegible] అటు చైనీస్‌ను కాని, [illegible] స్వదేశంలోని మాలటోవ్‌ను కాని బాహాటంగా, నిశితంగా [illegible] చకుండా కొంతవరకు తటస్థంగా ఉన్నట్టు నటిస్తూ, కృశ్చేవ్‌కు [illegible]లేకంగా తిరుగుబాటు చేలరేగి, [illegible]సలమయ్యే అవకాశం ఉంటే [illegible]త్వం స్వీకరించడానికి సిద్ధంగా [illegible]నని ఆశించడం జరిగింది. ఇటీ[illegible]వడిన సుస్లోవ్ విమర్శదృష్ట్యా [illegible]ల వర్గాన్నికృశ్చేవ్ పూర్తిగా విచ్ఛిన్నం చేసినట్టే కనిపిస్తున్నది.

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలలో తమచే పైచేయి అనీ, చైనాతో తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని రష్యన్లు ప్రకటిస్తున్నారు. దీనికి రుమేనియన్ నాయకత్వం సుముఖంగా లేదు. అంతర్జాతీయకమ్యూనిస్టు ఉద్యమ సమైక్యతను బలహీన పరుస్తుందనే కారణంగా ఫ్రెంచి ఇటాలియన్ పార్టీలు కూడా రష్యా వైఖరిపట్ల అంతగా ఉత్సాహాన్ని ప్రదర్శించలేదు.

శరణార్థుల సమస్య తీవ్రతను గుర్తించినట్టు బ్రిటన్ సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 (పి.టి.ఐ)

తూర్పు పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గాలవారి బాధలను తగ్గించడానికితమ పనులకు బడి వినియోగించ వలసినదిగా కోరుతూ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ప్రపంచ రాజకీయపేత్తలకు చేసిన విజ్ఞప్తికి బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూం నుండి సమాధానం అందినది.

భారత ఉపఖండంలో మత సంఘర్షణల ఫలితంగా ప్రజలు వలస పోవడం వల్ల ఏర్పడిన తీవ్ర మానవతా సమస్యలను బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించినదనీ, ఇరుదేశాల ప్రభుత్వాలకు ఆమోద కరమైన పరిష్కారాన్ని బ్రిటన్ హర్షించగలదని సర్ హ్యూం తనసమాధానంలో పేర్కొన్నారు.

సైప్రస్ ఈశాన్య ప్రాంతంలో పోరాటం విరమణ

నికోసియా, ఏప్రిల్ 7 (రాయిటర్)

సైప్రస్ ఈశాన్య ప్రాంతంలో పోరాటం నిలుపుదలకు అంగీకారం నిన్న కుదిరింది. సమితిసేనాని జనరల్ ప్రేమ్‌సింగ్‌జ్ఞాని నిన్న ఈ ప్రాంతాన్ని సందర్శించారు.

గత మూడురోజులుగా పోరాటం జరిగిన ఐదు గ్రామాలలో ఈ అంగీకారం ఫలితంగా కాల్పులవిరమణసాధ్యమైనది.

సైప్రస్‌లో సమితిసైనిక దళాల అటకాయింపు

నికోసియా, ఏప్రిల్ 7 (ఎ. యఫ్. పి)

గ్రీకు సైప్రియట్లు ఐక్యరాజ్య సమితి సైనిక దళాలను, శకటాలను ఇవ్వాళ సైప్రస్‌లో తిరిగి అటకాయించారు,

పురులియాలో కర్ఫ్యూ సడలింపు

పురులియా, ఏప్రిల్ 7 (పి.టి.ఐ)

పురులియా పట్నంలో ఇవ్వాళ కూడా ప్రశాంతంగానేవుంది.

పరిస్థితులలోని మెరుగుదల దృష్ట్యా కర్ఫ్యూవిధించిన కాలపరిమితిని కొన్ని గంటలు తగ్గించినట్టు అధికార ప్రకటన తెలుపుతుంది.

కర్ఫ్యూ విధించినకాలం శుక్రవారం నుండి ఉదయం ఐదు గంటలవరకు అమలులో వుంటుంది.

పాక్ హోమ్‌మంత్రి రాజఘాట్ సందర్శన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

పాకిస్తాన్ హోంమంత్రి శ్రీ హబీబుల్లాఖాన్ నేటిఉదయం రాజఘాట్‌ను సందర్శించి మహాత్మాగాంధీ సమాధిపై పుష్పగుచ్ఛాన్ని ఉంచారు.

రాష్ట్రపతితో సంభాషణలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

పాకిస్తాన్ విదేశాంగమంత్రి ఖాన్ హబీబుల్లాఖాన్ ఈ రోజు సాయంకాలం రాష్ట్రపతి భవనం వెళ్ళి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌తో 40 నిమిషాల పాటు గడిపారు.

నేపాల్ బాల్ హత్య కేసు ఉపసంహరణ

శ్రీనగర్, ఏప్రిల్ 7

నేపాల్ బాల్ హత్యకేసును శ్రీనగర్ బాంబు కేసును కాశ్మీర్ ప్రభుత్వం నేడు ఉపసంహరించినది.

సమాజంలోని వివిధ వర్గాల మధ్య సామరస్యం. సత్సంబంధాల సాధనకు గాను నిందితులందరిపైనా కేసులు ఉపసంహరించినట్టు అధికారికంగా తెలిపారు.

నెహ్రూకు పూర్తిస్వస్థత చేకూరినదని ముత్యాలరావు ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 7

ప్రధాని నెహ్రూకు పూర్తి ఆరోగ్యం చేకూరిందని ఆయన తమ దైనందిన కార్యక్రమాలలో పాల్గొంటున్నారని లోక్ సభడిప్యూటీస్పీకర్ శ్రీ జె. వి. ముత్యాలరావు నేడిక్కడ విలేకరులకు తెలియ చేసారు. లోక్ సభలో ప్రధాని ఇటీవల ఒక ప్రకటన చేసినప్పటికీ ఆయనకు పూర్తిగా స్వస్థత చేకూరలేదన్న అభిప్రాయం వున్నట్లు తెలుస్తున్నదనీఅదితప్పు అభిప్రాయమనీ శ్రీ రావు స్పష్టం చేసారు. ప్రధాని నెహ్రూనుగత రెండుమాసాలుగానిత్యం గమనిస్తున్నామని ఆయన ఇదివరకటి కన్నా మిక్కిలి ఆరోగ్యంగా వున్నారని శ్రీ ముత్యాలరావు తెలిపారు.

పంచాంగం

బు: వారం
8 4 1964

శ్రీ క్రోధి సంవత్సర అధికవైశాఖ బహుళ ఏకాదశి రాత్రి 2-9 వరకు; ధనిష్ఠ రాత్రి 12-19 వరకు; వర్జ్యం లేదు.

వ్యాపారస్తులకు:- వెండిబంగారాలు మంది; వస్త్రనూలు మంది; నూనెదినుసులు తేలి; మిర్చి, చింతపండు తగ్గుముఖం.

రైతులకు:- కలుపు తీయుటకు, యంత్రములు ఏర్పాటు చేయుటకు, వ్యవసాయ పనిముట్లు కొనుటకు అనుకూలము.

మంచిచెడ్డలు:- అధికారులను దర్శించుటకు యంత్రములు కొనుటకు అమ్ముటకు, చాపాలు దాఖలు చేయుటకు, శుభకార్య నిర్ణయాలకు, సంఘ రాజకీయాలకు, వృత్తి వ్యాపార అభివృద్ధికి, వ్యాయామ క్రీడలకు అనుకూలము.

అదృష్ట సంఖ్యలు: - 9-5-8

ఆంధ్రభూమి

బుధవారం 8 ఏప్రిల్ 1964

సున్నితమైన భాషలో కఠోర సత్యాలు

దేశంలో రాజకీయ వాతావరణం ఎలాగుందో అందరికీ తెలుసు. పోనా, ఆర్థికరంగం-ముఖ్యంగా ప్రణాళికారంగం-ఏలా ఉంది? మొన్న శ్రీ టి.టి.కె. స్థూలంగా అంచనా చెప్పారు. మూడవ పణాళికా కాలంలో పెట్టుబడి లక్ష్యాలు పూర్తిగా నెరవేరినా, ఉత్పత్తి లక్ష్యాలలోమాత్రం స్వల్పంగా లోటు ఉంటుందట. ఐతే ముఖ్యమైన ప్రాజెక్టు కార్యక్రమాలన్నీ ఆచరణలో పెట్టడంలో ఏమీలోపం ఉండదట.

టి.టి.కె. ఉపయోగించే భాష బహు సున్నితమైనది. అతి నాజూకైనది. ఆయన మహామేధావి, ఆర్థిక శాస్త్ర నిపుణుడూ కనుక ఓటమిని విజయంగానూ, విజయాన్ని ఓటమిగానూ భ్రాంతి కలిగించే పదజాలంతో విషయాన్ని అస్పష్టీకరించగలరు. ఐతే అసత్యం మాత్రం అడరు.

మనిన యథార్థాన్నే, సరిగా అర్థం కాని పద్ధతిలో వివరిస్తారు. ధనికవర్గాలు పన్నులను పగవేస్తున్నాయని సూటిగా చెప్పరు. "పన్నులు చెల్లించడంలో పారిశ్రామిక, వాణిజ్య వర్గాలు పొదుపు చేస్తున్నాయి" అంటారు. అర్థం ఒకటే; కాని భాష మాత్రం వేరు.

మూడవప్రణాళిక గురించి కూడా అలాగే చెప్పారు. పెట్టుబడి లక్ష్యాలను పూర్తిగా అందుకుంటామట! ఉత్పత్తి లక్ష్యాలలో మాత్రం లోటు వస్తుందట. అనగా పెట్టుబడికి తగిన ఉత్పత్తి జరగలేదనీ. ప్రణాళికా లక్ష్యాలు నెరవేరడం లేదనీ అర్థం! ఆయన నిజమే చెపుతున్నారుగాని, అది వెంటనే స్ఫురించకుండా జాగ్రత్త పడుతున్నారు!

ఉత్పత్తి వస్తువుల టోకు ధరలు ప్రస్తుత ప్రణాళిక మొదటి మూడేళ్లలోనూ 10 శాతం పెరిగాయని టి.టి.కె. గారే అంగీకరిస్తున్నారు. అనగా చిల్లర ధరలు యింకా పెరిగాయన్నమాట. గడచిన రెండేళ్ళలోనూ జీవితావసర వస్తువుల చిల్లరధరలు ముప్పై శాతం పెరిగాయి. ఈ పెరుగుదల ప్రభావం ఉత్పత్తిపై తప్పకుండా పడుతుంది. అందువల్లనే ఉత్పత్తి లక్ష్యాలను అందుకోలేక పోతున్నాము. పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతున్నాయి. తత్ఫలితంగా అంచనాలుతప్పిపోతున్నాయి. ధరలను అదుపులో పెట్టే శక్తి ప్రభుత్వానికి పూర్తిగా కొరవడింది అది సాధిస్తేగాని దర్వోల్బణం అరికట్టడం అసాధ్యం. దానిని అరికడితే గాని పణాళికా లక్ష్యాలు నెరవేరవు. పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరుగుతాయి ఆ నిష్పత్తిలో ఉత్పత్తి జరగదు అంతా ఒక విషమ చక్రం.

అంతవరకూ పాలకవర్గానికి అర్థమైంది. కాని ధరల అదుపు దల ఎలా సాధించాలో వారికి తెలియడం లేదు. కేంద్రంలో ఒక శాఖకూ మరొక శాఖకూ సమన్వయం లేకపోవడం వల్ల యిలాంటి స్థితి దాపురించింది. ప్లానింగ్ కమిషన్ ది ఒక దారి; హోమ్ శాఖది మరొక దారి. వ్యవసాయ, భారీ పరిశ్రమల శాఖలు వేరుగా వ్యవహరిస్తున్నాయి. ఎవరి మట్టుకు వారు రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. సోషలిజమ్ అనే కనికట్టులో పడి సూత్రాలను అనుసరిస్తున్నారు గాని యథార్థ స్థితిని అర్థం చేసుకోలేకండా ఉన్నారు. అందరూ కలిసి దేశాన్ని అయోమయం వేపు తీసుకు వెళుతున్నారు.

టి. టి. కె. కు అన్ని సంగతులూ తెలుసు. కాని ఆయన ఒక్కరూ చేయగలిగింది ఏముంటుంది? పెట్టుబడులు వృథా అవడంతప్ప ప్రణాళికాలక్ష్యాలను అందుకోలేక పోతున్నామని టి. టి. కె. వివరణ తాత్పర్యం. వ్యవసాయోత్పత్తి పెంచడం, ధరలను నిర్దాక్షిణ్యంగాఅదుపులో పెట్టడం — యీ రెండూ జరగకపోతే ఆర్థిక పరిస్థితి యింకా విషమిస్తుంది. కేంద్ర పాలకవర్గానికి చూడబోతే సవాలక్ష సమస్యలు. ఎటు చూసినా దిగ్భ్రాంతికరంగా ఉండేసరికి, ఏమి చెయ్యాలో పాలుపోక నిశ్చేష్టులైనారు. మూడు ప్రణాళికల తరవాత ఆర్థిక పరిస్థితి యిలా ఉంది. చివరకిది ఎక్కడికి దారి తీస్తుందో తెలియదు.

శరణార్థుల సహాయం కొరకు కలకత్తా ఆర్చి బిషప్ అభ్యర్థన

కలకత్తా, ఏప్రిల్ 6 (పి.టి.ఐ)

"శాంతి భద్రతల అన్వేషకులై; తూర్పు పాకిస్తాన్ నుండి వేలాది సంఖ్యలో శరణార్థులై పారిపోయి వచ్చిన" అల్పసంఖ్యాక వర్గ ప్రజలకు సహాయం చేయాలనీ ఇవాళ కలకత్తా ఆర్చిబిషప్ డాక్టర్ ఆల్బర్టు వి. డి సౌజా విజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞాపనాన్ని కాథలిక్ చర్చిలలో జరిగిన అన్ని ప్రార్థనల్లోను, మిషనరీ పాఠశాలలలోను చదివి "పీడిత సోదరుల సహాయార్థం జాతి మత విచక్షణ లేకుండా సగదురూపంగాను, వస్తు రూపంగాను విరాళాలు యివ్వాలని అభ్యర్థించారు. "అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన ప్రజలపై నే జరిపిన దారుణ హింసాకాండ ఫలితంగా తూర్పుపాకిస్తాన్ నుండి వేలాది శరణార్థులు ప్రాణభీతితో వస్తున్నారని" పై విజ్ఞాపనలో వివరించారు.

అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన వారిలో ఎక్కువమంది తమ ఆస్తులను కోల్పోయినందువల్ల వారు కనిష్ట జీవితావసరములు కూడా లేకుండా వున్నారనీ ఈ అభ్యర్థనలో పేర్కొన్నారు "శరణార్థుల సరియైనసంఖ్యను మదింపు చేయటం దుస్తరంగా వుంది. నిరాశ్రయులు తలిదండ్రులను కోల్పోయిన పిల్లల సంఖ్య వేలసంఖ్యలో వుంది. కాగా అత్యంతశీఘ్రంగా సాధ్యమైనంత పరకు వారికి తోడ్పడవలసిన బాధ్యత మనపై ఉన్నదని" కూడా ఈ విజ్ఞాపనలో వివరించారు.

శరణార్థుల సహాయం నిమిత్తం ఇక్కడి నుండి రెండు రైల్వే వాగనులలోను, మూడు లారీలలోను సరుకులను పంపినట్లు ఆర్చిబిషప్ చెప్పారు.

బాధిత సోదరులకు అవసరమైన ప్రాంతాలలో సహాయమును అందచేయటానికి ఆస్సాం ప్రభుత్వం వారాని రోజుకొకటి ఉచితంగా ఒక వాగన్‌ను ఏర్పాటుచేసింది. శరణార్థుల శిబిరాలలో డాక్టర్లుగాను, నర్సులుగాను, ఉపాధ్యాయులుగాను పని చేయటానికి వివిధమతవర్గసంస్థలకుచెందిన మహిళలు తమ సంసిద్ధతను వెల్లడించారు ఈ కృషి నిర్వహణకు యింకా అనేకమంది కావలసివస్తారని కూడా ఆర్చిబిషప్ చెప్పారు.

వినాయకుడి వీణ

క్షత్రమ స్వంత పరిసరాలలో ఉజ్వలంగా ప్రకాశించే స్థానిక మహాపాయకులు ఆ కీర్తిని పురస్కరించుకుని అంతకన్న విస్తృతమైన కార్యరంగంలోకి వెళ్లే సరికి వెలవెల బోతారు. కేంద్ర రక్షణ మంత్రి శ్రీ యస్వంత్ రావు చవాన్ యశస్సు అలాంటిదే అనిపిస్తుంది. 1962 సంవత్సరాంతంలో-చైనా దురాక్రమణ కొత్త రోజులలో ఆయన ఫెళ ఫెళ ఉపన్యాసాలతో ఢిల్లీకి వెళ్లారు. కృష్ణమీనన్ రక్షణమంత్రిగా ఉండకూడదని దేశ వ్యాప్తంగా గగ్గోలు బయలుదేరింది. ప్రధాని నెహ్రూ ఇండియా అంతటా దుర్భిణీ వేసి చూసి శ్రీ చవాన్‌పై దృష్టి నిలిపి, ఆయనను బొంబాయినుండి ఢిల్లీ తీసుకువెళ్లి రక్షణమంత్రి కుర్చీలో కూర్చోబెట్టారు.

ప్రజా జీవితాలు శ్యాంనికి కొత్త ఆశలు చిగురించాయి. చవాన్ సాహసాత్తూ అభినవ శివాజీ అని అందరూ కీర్తించారు. పత్రికలలో దుందుభులు మ్రోగాయి. చైనా దురాక్రమణ అక్కడితో ఆగిపోయింది. చవాన్ మాయాములో మన రక్షణ శాఖలు భాస్వంతంగా మెరిసిపోతాయని అనిపించింది.

* * *

సుమారు పద్దెనిమిది మాసాలు గడిచాయి. ఈ వ్యవధిలో చవాన్ వ్యక్తిత్వం పెరగలేదు సరిగదా లొంబాయి నాటి వ్యక్తిత్వాన్ని సైతం కొంచెం కోల్పోయి నలుగురిలో ఒకరుగా ఉన్నారులే అనిపించేస్తున్నారు. ఈ పద్దెనిమిది మాసాలలోనూ ఆయన చేసిన మహత్తర కృషి ఏమిటో అర్థంకావడం లేదు. అమెరికా ఆయుధాల సరఫరా విషయంలో బిజయానంద పట్నాయక్, టి.టి.కె. — ఆ యిద్దరూ సంప్రదింపులు జరిపారు, అటుతరువాత ముఖ్యమైన ఘట్టాలన్నింటిలోనూ ప్రధాని నెహ్రూ కృషి కనిపించింది. చవాన్ గారు సైడ్ వింగ్‌లోనే ఉంటూ వచ్చారు.

ఈ కాలంలో ఎన్నో సంఘటనలు జరిగాయి, పార్లమెంటులో రక్షణ విషయాలపై ఎప్పుడు చర్చ జరిగినా చవాన్ చేసిన ప్రసంగాలు, సభ్యుల ప్రశ్నలకు యిచ్చిన జవాబులు-అన్నీ చప్పచప్పగానే ఉంటున్నాయి. పాకిస్తాన్ హెలికాప్టర్లు మనదేశంలోకి వచ్చాయా? సరిహద్దులలో రోడ్లు వేస్తున్నారా? — యిలాంటి ప్రశ్నలు ఎన్ని వేసినా శ్రీ చవాన్ చెప్పే జవాబులు ఒకే తీరుగా ఉంటాయి. "ప్రభుత్వ దృష్టికిరాలేదు"- "ప్రభుత్వం దగ్గిర సమాచారం లేదు"- "పాకిస్తానీయులు సరిహద్దులలో రోడ్లు వేయడంలోని ఉద్దేశమేమిటో ప్రభుత్వానికి తెలియదు."- చప్పగా, నిస్సారంగా ఉండే జవాబులే కాని వైతన్యం తొణికిసలాడే ప్రసంగం ఒక్కటైనా ఉదాహరణకి లేదు.

అభినవ శివాజీ పరిస్థితి అలా ఉంది స్వరాష్ట్రంలోనే తప్ప అఖిల భారత స్థాయిలో ఆయన ప్రకాశించ లేరేమోననిపిస్తున్నది. మంచికో చెడ్డకో కృష్ణమీనన్ రక్షణమంత్రిగా ఉన్నన్నాళ్ళు సర్వదా ఏదో సంచలనం కలిగిస్తూండేవారు. విలక్షణమైన వ్యక్తిత్వం ప్రకాశిస్తూండేది చవాన్‌గారు ఎవరినీ ఆకర్షిస్తున్నట్లు కనబడరు. పార్లమెంటులో సభ్యులు ఏది అడిగినా తనకు తెలియదని చెపుతారు. అలాంటి జవాబులు ఎవరికీ ఉత్సాహాన్నివ్వవు.

ఐతే- నేటి కేంద్ర మంత్రివర్గంలో ఒక్క చవాన్‌నే వేరుపరచ నక్కరలేదు అత్యధికభాగం అలాగే స్వయంప్రకాశం లేకండా కాలక్షేపం చేసుకుంటూ పోతున్నారు అర్థికశాఖ, ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ- యీ శాఖల మంత్రులు (టి. టి. కె., సుబ్రహ్మణ్యం, కె. ఎల్. రావు) తమ శక్తిసామర్థ్యాలవల్ల ఆయా శాఖలను నిర్దుష్టంగా నిర్వహించి సత్ఫలితాలు సాధిస్తున్నారని ఢిల్లీ అభిజ్ఞవర్గాలవారు ఏకగ్రీవంగా అంగీకరిస్తున్నారు. తక్కిన శాఖల నిర్వహణ ఏదో సాగిపోతున్నదిగాని ఒక లక్ష్యం లేదు. గమ్యం అంతకన్నా లేదు. చాగ్లాగారు కొత్తగా వచ్చారు. లాల్ బహదూర్ శాస్త్రిగారిది అనిర్వచనీయమైనబాధ్యత నంచాగారికి వల్లమాలినన్ని ఆశయాలున్నాయిగాని ఒకే తుణంలో పదిదిక్కుల వైపు పరిగెడుతూంటారట. అందరూ కాంగ్రెస్ అగ్రనాయకులు కనక బోలెడన్ని రాజకీయాలు. అంచేత ఒకరి కాళ్ళకు ఒకరు అడ్డం తగులుతూ తుణం తీరిక లేకండా పార్టీ గొడవలో మునకలు వేస్తుంటారు.

* * *

స్వాతంత్ర్యంవచ్చిన తరువాత, నేడు ఎదుర్కొంటున్నన్నిక్లిష్టపరిస్థితులను దేశం యిదివరకెన్నడూ ఎదుర్కోలేదు కాని. కేంద్రప్రభుత్వంలో నాయకత్వం చూడబోతే యిప్పుడున్నట్టి "నగటు ప్రతిభ" నాయకత్వం యిదివరకెన్నడూ లేదు మహోన్నతుడైన ప్రధాని నెహ్రూ ఆరోగ్యం కొంచెం దెబ్బతింది. చెనుకటివలె తీక్ష్ణంగా కృషిచేయలేరు. చుట్టూరా ఉన్న సహచరులు అంతంతమాత్రంవాళ్లు. ఇలాంటి మూడవ తరగతి నాయకత్వంలో ఒకటోరకం ప్రమాదాలను దేశం ఎలా ఎదుర్కోవడం?- అదీ నేటి యక్షప్రశ్న.

కాశ్మీర్ సమస్య బృహదాకారం దాల్చింది మొదటినుండీ అక్కడ తప్పటడుగులే వేస్తూ వచ్చాము. ఒక పొరపాటును సరిదిద్దడానికి మరొక పొరపాటు. ఇప్పుడు మళ్ళీ షేక్ అబ్దుల్లా విడుదలతో మరొక కొత్త అధ్యాయం. ఆయన వైఖరి ఏమిటా అని నిరీక్షిస్తూ కూర్చోవాలి అబ్దుల్లా ఎదురు తిరిగితే ఏం చెయ్యడం? కాశ్మీర్‌లో భంగపాటు చెందితే ఏం చెయ్యడం ? పాకిస్తాన్ మైనారిటీలకు శాశ్వత పరిష్కారమార్గం అంటూ ఏనాటికైనా ఉంటుందా ? లేనప్పుడు మన విధానమేమిటి?— ఇన్ని సమస్యలు మనల్ని కలవరపెడుతున్నాయి. దేశ రాజకీయ భవిష్యత్తు మి కాసున్నది?—నాయకత్వం అలిసిపోయి, ఏరోజు కారోజు కాలక్షేపం చేస్తున్నది. చవాన్‌వంటి మంత్రుల్ని ఏ ప్రశ్న వేసినా, "ప్రభుత్వంవద్ద సమాచారం లేదు."అంటారు అందరికీ అదే ధోరణి. ప్రజలు నిస్పృహ చెందుతున్నారని కూడా గ్రహించడం లేదు.

—(గోరా)

భద్రతామండలిలో యెమన్ వాదానికి అమెరికా మద్దతు

ఐక్యరాజ్యసమితి, (న్యూయార్క్) ఏప్రిల్ 7 (రాయటర్)

యెమన్‌పై బ్రిటన్ దాడిజరిపిందనే ఆరోపణపై నిన్న భద్రతా మండలి చర్చలో పాల్గొంటూ, "వివాదాల పరిష్కారానికై బలప్రయోగాన్ని చేయటంపట్ల అసమ్మతిని తెలియచేయడంలో సభ్యులందరూ ఏకమైనారని" అమెరికా ప్రతినిధివర్గ నాయకులు స్టీవెన్‌సన్ అన్నారు.

బ్రిటన్ మద్దతుచేస్తున్న దక్షిణ అరేబియా సమాఖ్యకు, యెమన్‌కు మధ్య చెలరేగిన వివాదంలో భవిష్యత్తును గూర్చి చర్చించాలని స్టీవెన్‌సన్ భద్రతామండలికి చెప్పారు.

గతనెల 28వ తేదీన యెమన్ సరిహద్దులపై రాయల్ వైమానికదళాలు జరిపిన దాడితోసహా, సరిహద్దులపై జరిగే దాడులు పూర్తి యుద్ధంగామారే అవకాశం ఉంది, కాబట్టి ఐక్యరాజ్య సమితి చర్చించటానికి ఇది సరియైన అంశమేనని ఆయన అన్నారు.

ప్రతీకారచర్యగా జరిగే దాడులు చెచ్చగొట్టే చర్యలు గతంలో ఎక్కడ జరిగినా, వాటిని ఎవరు చేసినా, అమెరికా దానిని బహిరంగంగాఖండించిందని కూడా ఆయన అన్నారు.

నాగాలాండ్‌లో శాంతి స్థాపనకు చాలిహా కృషి

గౌహతి, ఏప్రిల్ 7 (పి.టి ఐ)

నాగాలాండ్ చర్చి మండలి ప్రారంభించిన శాంతి సంఘం, నాగాలాండ్‌లో మామూలు శాంతియుత పరిస్థితులను నెలకొల్పే పారమార్థిక చర్యలు తీసుకోవడం ప్రారంభించిందని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి.పి. చాలిహా విలేఖరులకు చెప్పారు.

ఈ శాంతి సంఘంలో ఒక సభ్యుడైన శ్రీ చాలిహాతో లండన్‌లో నాగా విదేశీయ నాయకుడు ఫిజోకు ఆశ్రయమిచ్చిన రెవరెండ్ మైకేల్ స్కాట్ కూడా కోహిమానుండి ఢిల్లీకి వెడుతూ ఇక్కడికి వచ్చారు.

శాంతిప్రయత్నాలపట్ల నాగాప్రజలు చాల సుముఖభావంతో వున్నారనీ, తన పట్ల వారు ఎంతో స్నేహాన్ని ప్రదర్శించారనీ, తమ రాష్ట్రానికి తిరిగి రావాలని కోరారనీ శ్రీ చాలిహా చెప్పారు.

నాగాలాండ్ అసెంబ్లీ శాంతిసమితి అమోదం తెలిపింది,

రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితులను నెలకొల్పడానికి కృషిచేసే నిమిత్తం అసెంబ్లీ ముఖ్యమంత్రి శ్రీ పి సీయూ ఆవో అధ్యక్షుడుగా 8 మందితో ఒక కమిటీని నియమించింది. ఇందులో ప్రభుత్వ పక్షానికి చెందిన సభ్యులతో పాటు ప్రతిపక్షానికి చెందిన సభ్యులు కూడా వున్నారు.

చర్చి మండలినాయకులు శాంతి ప్రతిపాదనలను ప్రచారం చేయడమే కాకుండా నాగా జాతీయసుండలి ప్రతినిధులను, అజ్ఞాతోద్యమ నాయకులను కూడా కలుసుకొని సంప్రదింపులు జరుపుతారు. ఇందు కనువైన పేరులు సూచించవలసినదిగా చర్చి మండలి అజ్ఞాతోద్యమ నాయకులకు అప్పుడే ఉత్తరాలు వ్రాసింది.

శ్రీ స్కాట్ తోకలిసి తాము ఒక తాత్కాలిక కార్యక్రమాన్ని రూపొందించామని శ్రీ చాలిహా చెప్పారు. ఫిజోను రంగంలోకి తీసుకొని రావడానికి ఇది అడ్డు కాదని కూడా ఆయన అన్నారు.

ఢిల్లీనుండి తిరిగివచ్చిన పిదప మరొకసారి నాగాలాండ్ సందర్శించాలనుకొంటున్నట్లు శ్రీ చాలిహా చెప్పారు.

ఎనుకూరువద్ద జీపు ప్రమాదంలో ఏడుగురు పోలీసులకు గాయాలు

కొత్తగూడెం, ఏప్రిల్ 7

ఇక్కడకు 20 మైళ్ళలో గల ఎనుకూరు వద్ద పోలీసు బృందాన్ని తీసుకు వెడుతున్న ఒక జీపు తలక్రిందు కాగా స్పెషల్ బ్రాంచి సబ్ ఇన్‌స్పెక్టర్‌తో సహా ఏడుగురు పోలీసులకు గాయాలు తగిలాయి.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఖమ్మం నుండి భద్రాచలం వెడుతుండగా, యీ పోలీసు బృందం వారి వెంట వెళ్ళింది.

గాయపడిన పోలీసులను కొత్తగూడెం ఆసుపత్రిలో చేర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రణాళికల మంత్రి శ్రీ చెన్నారెడ్డి, కొత్తగూడెం ఆసుపత్రికి వెళ్ళి, గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితులను గూర్చి దర్యాప్తు జరిపారు.

పెదకాకాని సమితి అధ్యక్షుడుగా పకీరయ్య ఎన్నిక

గుంటూరు, ఏప్రిల్ 7

గత నెల 30 న జరిగిన పెదకాకాని పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశంలో సమితి అధ్యక్షపదవికి బుడంపాడు గ్రామపంచాయతి అధ్యక్షులు శ్రీ మాచాబత్తుని పకీరయ్య నాయుడు (కాం) ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల నిర్వహణాధికారి గుంటూరు ఆర్. డి. ఒ. శ్రీ పి.వి. రామారావు ప్రకటించారు. సమితి సమావేశానికి శ్రీ రామారావు అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షపదవికి శ్రీ పకీరయ్యనాయుడు పేరును శాసనసభ్యుడు శ్రీ వంగులూరి కోటేశ్వరరావు సమావేశంలో ప్రతిపాదించగా కంతేరు పంచాయతి ఉపాధ్యక్షుడు శ్రీ వానిరెడ్డి మల్లిఖార్జునరావు చౌదరి బలపర్చారు. పోటీకి మరో అభ్యర్థి పేరును ఎవరూ సూచించనందున శ్రీ మాచాబత్తుని పకీరయ్య సమితి అధ్యక్షులుగా ఎన్నికైనట్టు ఎన్నిక నిర్వహణాధికారి ప్రకటించారు.

పెదకాకాని పంచాయతి సమితి ఉపాధ్యక్షుని ఎన్నిక సందర్భంలో అదే రోజున జరిగిన సమావేశానికి సమితి నూతన అధ్యక్షులు శ్రీ మాచాబత్తుని పకీరయ్య నాయుడు అధ్యక్షత వహించి ఎన్నికను నిర్వహించారు. సమితి ఉపాధ్యక్షుడు పదవికి శ్రీ వానిరెడ్డి మల్లిఖార్జునరావు (కంతేరు) ఎరును శాసనసభ్యుడు శ్రీ ఎలులపల్లి శ్రీకృష్ణ ప్రతిపాదించగా పెదకాకాని పంచాయతి అధ్యక్షుడు శ్రీ పల్లూరి గంగాధరరావు బలపరచారు. పోటీకి మరో అభ్యర్థి ఎవరూ లేనందున సమితి ఉపాధ్యక్షులుగా శ్రీ మల్లిఖార్జునరావు చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు సమావేశ అధ్యక్షులు ప్రకటించారు.

కృష్ణాజిల్లా మహిళా సేవికల సదస్సు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 7

స్థానిక భారత మహిళా మండలి ఆవరణలో ఏర్పాటైన జిల్లా మహిళా సేవికల, గ్రామ సేవికల సదస్సుకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఈ నెల ఏన ప్రారంభోత్సవం చేసారు. కృష్ణా జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. అంకినీడు ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు. ఈ సదస్సు మూడు రోజులపాటు కొనసాగుతుంది. రాష్ట్ర మంత్రి శ్రీ ఎం ఆర్. అప్పారావు సదస్సునుప్రారంభిస్తూ, ప్రభుత్వం అమలుకు తీసుకొన్న సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను వివరించి, మహిళా సంక్షేమ కార్యక్రమాల అమలు కృషికి మహిళాలోకం అండదండలు లభించేటట్టు చూడవలసిందని, కొన్ని కార్యక్రమాలకు ఎదురవుతున్న అవరోధాలను తొలగించి అవి నిర్విఘ్నంగా అమలు కావడానికి పరిష్కార మార్గాన్ని అన్వేషించవలసిందని గ్రామసేవికలు. ముఖ్య సేవికలకు. విజ్ఞప్తిచేసారు. మహిళా సంక్షేమశాఖ, పంచాయతి సమితులు అందచేస్తున్న సహాయ సహకారాలు తమకొరకేనన్న విశ్వాసం మహిళలకు కలిగేటట్లు మహిళా కార్యకర్తలు నచ్చచెప్పవలసిన అవసరమెంతైనా వున్నదన్న అభిప్రాయాన్ని సభాధ్యక్షులు శ్రీ అంకినీడు వ్యక్తం చేసారు.

కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, మహిళా సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు నిర్విఘ్నంగా అమలు జరగడానికి అన్ని విషయాలనూ చర్చించి సృజనాత్మకమైన సూచనలు చేయవలసిందని సదస్సులో పాల్గొనవచ్చిన ముఖ్యసేవికలు, గ్రామసేవికలకు సలహా యిచ్చారు.

సభా ప్రారంభంలో మహిళా సంక్షేమశాఖ రీజినల్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి కృష్ణకుమారి రాష్ట్ర మంత్రికి, అతిథులకు స్వాగతంచెప్పారు. మహిళా సంక్షేమం అసిస్టెంట్ ఆఫీసర్ శ్రీమతి వి. సత్యవతి సభకు అందచేసిన నివేదికలో జిల్లాలోని మహిళా, శిశు సంక్షేమ శాఖల కార్యకలాపాలను వివరించారు. రేడియో గ్రామీణ గోష్ఠుల చీఫ్ ఆర్గనైజర్ శ్రీ ఎస్.వి. నారాయణరావు మహిళలు, బాలల క్షేమాల క్లబ్బులు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను వివరించారు.

దేశ అత్యవసర పరిస్థితులలో మహిళలు నిర్వహించిన ప్రముఖ పాత్రను జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ కె. నాగభూషణరెడ్డి సభలో ప్రస్తావించారు

జిల్లాలో వివిధ కేంద్రాలకు చెందిన మహిళాసంస్థల ప్రతినిధులుకూడా సదస్సుకు హాజరైనారు.

గాట్ ఒడంబడిక స్థానే కొత్త సంస్థ ఏర్పాటుకు బ్రిటన్ ప్రాతికూల్యం

జెనీవా, ఏప్రిల్ 6 (పిటిఐ)

గాట్ ప్రయోజనాలు పరిమితంగా ఉన్నవనే కారణంగా, సోషలిస్టు దేశాలు కోరినట్టు కొత్తగా ప్రపంచ వాణిజ్య సంస్థ స్థాపనకు నిస్పృత పథకం రూపొందించాలన్న సూచనను బ్రిటన్ నేడు తీవ్రంగా వ్యతిరేకించింది.

సోషలిస్టు దేశాల ప్రతిపాదనను ఆసియా, ఆఫ్రికా లాటిన్ అమెరికాలలోని అనేక వర్ధమాన దేశాలు బలపరచాయి.

121 దేశాలుపాల్గొంటున్న ప్రపంచ వాణిజ్య అభివృద్ధి వ్యవహారాల మహాసభలో బ్రిటిష్ ప్రతినిధి శ్రీ ఎడ్వర్డ్ హీత్ మాట్లాడుతూ, గాట్ ఒడంబడికకొనసాగవలసినదేనని తీవ్రంగా సమర్థించారు. గాట్ సంస్థాపన సభ్యులలో బ్రిటన్ ఒకటి. రెండవ ప్రపంచ యుద్ధానికి పూర్వం అంతర్జాతీయ వాణిజ్యంలో నెలకొన్న క్లిష్టపరిస్థితిని విస్మరించరాదని చెబుతూ. అతర్వాత అనేక స్వతంత్ర దేశాలు అవతరించినప్పటికీ. గాట్ ఒడంబడికను రద్దు చేయడం తగదనీ. వర్ధమాన దేశాల వాణిజ్య సమస్యలకు సంబంధించి గాట్ ఒడంబడికను మరింత పటిష్టవంతమైన సాధనంగా అభివృద్ధి పరచుకోవడం వివేకవంతమైన మార్గం కాగలదని శ్రీ హీత్ చెప్పారు.

అభివృద్ధికార్యక్రమాలకు ఉమ్మడి సహాయం

ప్రపంచ వాణిజ్య మహాసభలో భారత ప్రతినిధి సూచన

జెనీవా, ఏప్రిల్ 8 (పి టి.ఐ)

ఒక్కొక్క పథకం కొరకు ప్రత్యేకంగా కాక, మొత్తం అభివృద్ధి కార్యక్రమాలకు జరే పేరు క్రింద సహాయం అందచేయాలని ప్రపంచ వాణిజ్య, అభివృద్ధి వ్యవహారాల మహాసభలో భారత రిజర్వు బ్యాంకు డైరెక్టరు డాక్టరు ఎస్. ఇ. శర్మ నేడు విజ్ఞప్తి చేసారు.

మహాసభ ఉపసంఘంలో డాక్టర్ శర్మ మాట్లాడుతూ, ఒక్కొక్క పథకానికి ప్రత్యేకంగా సహాయం పుంజుకోవడం వల్ల, సహాయం పొందే దేశం తిప్పుపథకాలకు పరికరాలు కొనుగోలు చేసుకొనే అవకాశం ఉండదనీ, పథకాన్ని సమలువలనే కార్యక్రమాన్ని దిగ్వంధం చేసినట్టు కాగలదని అన్నారు.

ప్రజావాణి

బియ్యం ధరలు

అయ్యా!

మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి. ఆహారమంత్రిగారలు బియ్యంధర పెరగకుండాను, రహస్యపు నిలువలు చేయకుండాను గట్టిచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇది విని బీదప్రజలు ఎంతో ఆనందించారు.

గత 8 ఏళ్ళుగా బియ్యంధర ఆకాశాన్నంటిందనే విషయం అందరికీ విదితమే. భారత దేశపు ధాన్యాగారమని పేరు పొందిన మనరాష్ట్రంలోనే చెప్పలేని ధరలవల్ల బీదప్రజలు క్రుంగిపోతున్నారు. ఈ అధికధరలవల్ల కనీసం ఒక పూటయినా తినడానికి బీదప్రజలు నోచుకోలేక పోతున్నారు. ఇది నగ్న సత్యమే.

గౌరవనీయులైన మంత్రులు వాగ్దానాలు హామీలు కొల్లలుగా ఇస్తారు ఆచరణలో అని కనబడుతున్నాయా అంటే- చాలామటుకు పూజ్యమే. ఇది మన భారతదేశ సోషలిజానికే పూర్తి విరుద్ధం. అని అందరికీ తెలుసు, అయినా ఏమీ చేయలేక పోతున్నారు.

ఈ విషయంలో వర్తకులు అవర స్వార్థపరత్వం కాటిప్రమాణం కనబడుతోంది. అనలు మంత్రుల ప్రకటనలూ- ఇవీ వీరు చూడనయినా చూస్తేనా అని సందేహం. చూచినా ఏమాత్రం విలువ నివ్వటంలేదని నిస్సందేహంగా తెలుస్తోంది.

ఏది ఎటులయినా వర్తకులు తమ స్వార్థానికి బీదప్రజలను గురిచేయవద్దని, అటుల చేసినవారిని ప్రభుత్వం తగుచర్య తీసుకొని అతి కఠినంగా శిక్షించవలెనని వలుమార్లు ప్రార్థిస్తున్నాను.

యస్. సువేదరావు,
యస్. లక్ష్మీనరసయ్య.
మల్లేపల్లి-హైదరాబాదు.

కోరుట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా ఆవశ్యకత

అయ్యా,

కోరుట్ల పట్టణము కరీంనగర్ జిల్లాలో ఉంది. పట్టణ జనాభా సుమారు 20 వేలు. ఈ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ట్రావిలర్స్ బంగళా, తంతి తపాలా కార్యాలయము, పోలీసు స్టేషను, హైస్కూలు ఉన్నాయి. ఇది హైదరాబాద్ ఎస్.సి పరిశ్రమ కేంద్రము.

7 వడ్లమిల్లులు, 8 కస్టోరోత మిల్లులు, సిమెంటు కార్ఖానాలు, బీడీ ఫ్యాక్టరీలు కూడా యీ పట్టణంలో ఉన్నాయి. బీడీ పరిశ్రమకు యీ గ్రామం పేరెన్నికగన్నది

కోరుట్లకు 14 మైళ్ళ దూరంలో ఉన్న జగిత్యాలకు, రామగుండంనుండి వి

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్
టెండర్ నోటీసు

తేదీ 6-4-1964

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టరుల నుండి ఈ దిగువ పనులు చేయడానికి సీలుపేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లు కమిషనర్ పేరట ఈదిగువ సంతకంచేసినవారి కార్యాలయానికి 13-4-1964 మధ్యాహ్నం 3 గంటలలోగాచేరాలి. టెండర్లను అదే రోజు మధ్యాహ్నం 4 గంటలకు తెరుస్తారు.

టెండర్లను స్పష్టంగాను, విడి అక్షరాలలోను వ్రాయాలి, అన్నిటి కన్న తక్కువ టెండరును మునిసిపల్ కమిషనర్ అంగీకరించి తీరాలనే నిర్బంధం లేదు. టెండర్ షెడ్యూల్‌ను ఎమ్. సి. హెచ్. ట్రెజరీ సెక్షన్ నుండి పొందవచ్చు.

వరుస నెం.	పని పేరు	అంచనా మొత్తం	2 1/2 శాతం ధరావత్తు	పూర్తి చేయ వలసిన గడువు
1.	మంగల్‌హాట్ నియోజక వర్గం చౌరహజన్సీ పోలీస్ స్టేషన్ నుండి శ్రీసుఖ్ లాల్ సింగ్ ఇంటి వరకు సి.సి. రోడ్డు నిర్మాణం.	14620/-	366/-	3 నెలలు
2.	మోదీ పూరా 14-11-383 నెంబరు గల ఇంటి నుండి 393 నెంబరు గల ఇంటి వరకు మట్టి అడుగుతో మూడు అంగుళాల మందం షాబాదు రాళ్ళు వరవడం.	3300/-	83/-	2 నెలలు
3.	హనుమాన్ గల్లీ వద్ద 21-7-749 నుండి 764 వరకు సి.సి. రోడ్డు నిర్మాణం కాంక్రిటు సిమెంటు పలకలు, షాబాద్ రాళ్ళు వరవడం,	5200/-	130/-	2 నెలలు
4.	21-7-347 నెంబరు ఇంటి నుండి మూసీ సిద్దీఖి మసీదు వరకు సి.సి. రోడ్డు నిర్మాణం.	4700/-	118/-	2 నెలలు
5.	మిట్టాఖేర్ నుండి లాడ్ బజారు వరకు షాబాద్ రాళ్ళ ఫ్లోరింగు, సిమెంటు కాంక్రీటు వలకలు వేయడం.	7600/-	190/-	2 నెలలు
6.	భోకర్ వాడి వద్ద 21-7-59 నెంబరుఇంటినుండి 21-7-597 నెంబరు ఇంటివరకు సి. సి. రోడ్డు నిర్మాణం.	5300/-	133/-	2 నెలలు
7.	రియాద్‌గంజ్‌లో 21-1-628 నెంబరుగల ఇంటినుండి 21-1-1000/1 నెంబరుగల ఇంటివరకు సి. సి. రోడ్డు నిర్మాణం.	4200/-	105/-	2 నెలలు
8.	శాలిమ్ మాలూధ్‌నుండి మీర్ జోహాన్ రోడ్డు మట్టుకు సి. సి. రోడ్డు నిర్మాణం.	6000/-	150/-	2 నెలలు
9.	వకేల్ ప్లేగ్రౌండ్‌నుండి షాలీ బండాలోని రూప్‌లాల్ బజార్ వరకు సి. సి. రోడ్డు నిర్మాణం.	13750/-	344/-	3 నెలలు
10.	శాలిమ్ మాలూధ్ వద్ద పెవీయిన్ చుట్టూ రేలింగా కట్టడం.	4970/-	124/-	2 నెలలు
11.	గనీహోటలు నుండి ఫర్‌హత్ నగర్ వరకు సి. సి. రోడ్డు నిర్మాణం.	11180/-	280/-	3 నెలలు
12.	అమీరుపేట నియోజక వర్గంలోని ఫర్‌హత్‌నగర్‌లో 6వ నెంబరు స్తంభం నుండి 7వ నంబరు స్తంభం వరకు మోతీ బాలాపై వంతెనలు నిర్మించడం.	11000/-	275/-	3 నెలలు
13.	ధూల్‌పేటలో 14-10-1179 1168, 1177, 1171, నెంబరు ఇండ్లు మొదలుకొని పి.డబ్ల్యు.డి 374 వరకు 3 అంగుళాల మట్టిపై షాబాద్ రాళ్లఫ్లోరింగు.	4000/-	100/-	2 నెలలు
14.	ధూల్‌పేటలో 14-10-40 నుండి 14-10-28 మూడంగుళాల మట్టితో షాబాద్ రాళ్ల ఫ్లోరింగ్ వేయడం.	5150/-	129/-	2 నెలలు
15.	ధూల్ పేటలో 14-10-660 నెంబరు ఇంటినుండి 14-10 698 ఇంటివరకు సి సి. రోడ్డు నిర్మాణం.	8200/-	205/-	2 1/2 నెలలు
16.	ధూల్ పేటలో 14-8-576 నెంబరుఇంటినుండి 14 8-304 నెంబరు ఇంటివరకు సి. సి. రోడ్డు, డ్రైనేజిస్టోరునిర్మించడం	5301/-	133/-	2 నెలలు
17.	ధూల్ పేటలో 14-10-364 నెంబరు ఇంటినుండి 377 తరువాత 14-10. 382 నెంబరు ఇంటివరకు.	5460/-	137/-	2 నెలలు
18.	ధూల్ పేటలో 14-10-217 నెంబరు ఇంటినుండి 308,242 14-10-305 నెంబరు ఇంటి వరకు సి.సి. రోడ్డు నిర్మాణం.	9639/-	241/-	3 నెలలు
19.	అఫ్జల్ గంజ్ నియోజకవర్గంలో 15-3-535 నెంబరు ఇంటి నుండి 312 వరకు షాబాద్ రాళ్ల ఫ్లోరింగ్. వేయడం.	3700/-	93/-	2 నెలలు
20.	అఫ్జల్‌గంజ్ నియోజకవర్గంలోని 15-3-523 నెంబరు నుండి 367 వరకు షాబాద్ రాళ్ల ఫ్లోరింగ్ వేయడం.	5000/-	125/-	2 నెలలు
21.	అఫ్జల్‌గంజ్ నియోజకవర్గంలో 15-3-536 నెంబరు ఇంటినుండి 283 ఇంటివరకు షాబాద్ రాళ్ల ఫ్లోరింగ్ వేయడం.	3780/-	95/-	1 1/2 నెలలు
22.	కమాల్ ఖాన్ దేవిడి నుండి డాక్టర్ వెంకటరెడ్డి దవాఖానా వరకు సి. సి. రోడ్డు నిర్మాణం.	15100/-	378/-	3 నెలలు

సం. సయ్యద్ ఫరీదుద్దీన్ అలీ
సిటీ ఇంజనీరు యం. సి. హెచ్.

వాల్కాట్‌ను ఫ్రాన్స్‌నుండి రప్పించడానికి వీలులేని పరిస్థితి

లోక్‌సభలో రాజ్‌బహదూర్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 (పి టి ఐ.)

అమెరికా వ్యాపారి, వైమానికుడు అయిన డేనియల్ వాల్కాట్ చేసిన నేరాలకు, భారత వైమానికచట్టాలూ నిబంధనలను అనుసరించి తిరిగి ఈ దేశానికి రాబట్టడానికి అవకాశం లేకుండా వుందని, కేంద్ర ప్రభుత్వం న్యాయశాస్త్ర సంబంధిత సలహాను అనుసరించి నిర్ణయించినట్లు నేడు లోక్‌సభలో రవాణాశాఖ సహాయ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ అన్నారు.

ప్రస్తుతం ఫ్రాంసులో నిర్బంధంలో వున్న వాల్కాట్‌ను అక్కడినుండి తిరిగి తీసుకొనిరావడంలో ఎందుకు ఆలస్యం జరుగుతోందని శ్రీ హెచ్.వి. కామత్ ప్రశ్నించినపుడు అనేక ప్రశ్నలు వేశారు.

వాల్కాట్ ఢిల్లీ సఫ్దర్ జంగ్ విమానాశ్రయంనుంచి స్వంత విమానంలో ఎగిరి తప్పించుకొని పోయిన పరిస్థితులపై విచారణ జరుపుతున్న అధికారి ఇంకా ఎందుకు తన వరిశీలనాంశాలను నివేదించలేదని శ్రీ కామత్ ప్రశ్నించారు.

మే నెల మధ్యలో ఆ అధికారి విచారణ నివేదిక ప్రభుత్వానికి అందవలసి వుందని మంత్రి ప్రకటించారు. ఆ అధికారి పేర విమానయాన శాఖ మాజీ డైరెక్టర్ అనీ, ఆయన విచారణ రోజూ ముందుకు సాగుతున్నదనీ చెప్పారు.

అంతకుముందు ఉపమంత్రి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్, ఈ అధికారి పూర్తిశాలం పనిచేసే అధికారి కాదనీ, అయినప్పటికీ విచారణను త్వరితంగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నారనీ, ఈ లోగా విమానాశ్రయాల్లో ఇలాంటి పారిపోవడాలు జరక్కుండా అవసరమైన జాగ్రతలు తీసుకొంటున్నారనీ చెప్పారు.

ఈ వ్యవహారంలోని ఆరోపణలకు దాఖలాలు లభ్యమయ్యేలోగా వాల్కాట్ వారికి తోడ్పడినారనుకొంటున్న అధికారులను శిక్షించే వీలులేదని శ్రీ మొహియుద్దీన్ అన్నారు.

అక్రమంగా గుడిసెలు వేసినందుకు జరిమానా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, ఏప్రిల్ 7

సికిందరాబాదులోని ఐదవ నగర మేజిస్ట్రేటు శ్రీ పి. రామకృష్ణ, మరొక జట్టుకు చెందిన ఎనిమిదిమంది స్త్రీలు, సికిందరాబాదులోని వై. డబ్ల్యు. సి. ఎ. వెనుకవైపున ఉన్న స్థలంలో సికిందరాబాదు కంటోన్మెంటు బోర్డు అనుమతి లేకుండా శాశ్వతమైన గుడిసెలు నిర్మించినందుకు ఒక్కొక్కరికి మూడు రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పుచెప్పారు. జరిమానా చెల్లించకపోతే మూడు దినాలు జైలు శిక్ష అనుభవించాలని నగర మేజిస్ట్రేటు శిక్షవిధించారు. నిందితులైన ముద్దాయిలు జరిమానాచెల్లించటానికంటె జైలుశిక్షనే కోరుకున్నారు.

వాణిజ్య భూమి

ఉస్మాన్‌సాహి వాటాలధర స్వల్పంగా తగ్గుదల

హైదరాబాద్, ఏప్రిల్ 7

నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం మిశ్రమ ధోరణిలో సాగింది. ఉస్మాన్ సాహి మిల్స్ వాటాల ధర ఒక రూపాయితగ్గి 44-00 వద్ద ముగియగా నిజాంసుగర్ వాటాల ధర 50 నయాపైసలు పెరిగి 55-00 వద్ద ముగిసింది.

ముగింపు ధరలు (ఏప్రిల్ 7)

అర్డినరీ:- ఆజంజాహి 51-00; డి.సి.ఆర్. 79-00; ఎం. ఎస్. కె. 1-50; సిర్ సిల్క్ 7-69; ఉస్మాన్ సాహి 45-00; సూర్యలక్ష్మి 2-50; సిర్పూర్ పేపర్ 12-37; కెమికల్ ఫార్మస్యూటికల్స్ 23-00; కెమికల్ ఫెర్టిలైజర్స్ 9-00; బయోకెమికల్ 4-06; నిజాంసుగర్ 55-00; సింగరేణి 9-75; వజీర్ సుల్తాన్ 34-25; తుంగభద్రా ఇండస్ట్రీస్ 9-00; హైదరాబాదు రోలర్ ఫ్లోర్ 4-50; ఆస్ బెస్టాస్ సిమెంట్ 24-00; హైదరాబాదు పాటరీస్ 12-00; వన్యం సిమెంట్స్ 100-00; ఇండియన్ డెటొనేటర్స్ 50-00; ఆటోఫిన్ లిమిటెడ్ 50-00; అల్విన్ మెటల్స్ 12-00; హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 31-00; మోపెడ్స్ ఇండియా 2-50;

ప్రిఫరెన్స్ వాటాలు:-
నిజామ్‌సుగర్ 5 శాతం 19-00; నిజామ్‌సుగర్ 4 శాతం 15-00; సిర్పూర్ పేపర్ 6 శాతం 4-25; సిర్ సిల్క్ 6 శాతం 125-00; వజీర్ సుల్తాన్ 7 శాతం 95-00; నిజామ్ రైల్వే 5 శాతం 210-00

సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 1/2 శాతం (1974) 99-31; 4 1/4 శాతం (1970) 98-12; 4 1/4 శాతం (1972) 97-75; 4 శాతం (1967) 97-00; 4 శాతం (1968) 97-00. 4 శాతం (1969) 97-00; 4 శాతం (1971) 96-50.

హైదరాబాద్ స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00; 4 శాతం (1968) 97-00.

విద్యుచ్ఛక్తి బాండ్లు:-
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00.

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి ప్రెసిడెంటు శ్రీ వి. రంగాచారి మృతికి సంతాప సూచకంగా నేడు మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి మూసి వేయబడింది.

వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ వార్షిక మహాసభలు వాషింగ్టన్‌లో అమెరికా ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన ఉన్న శ్రీ రంగాచారి హృద్రోగంవలన నిన్న న్యూయార్క్‌లో మరణించారు. ఆయన వయస్సు 49 సంవత్సరాలు

నగర మార్కెట్

కొత్తూరి సీతయ్య సుప్త
ఫోన్ : 41255

100 కిలోల గ్రాముల తూకం
మంగళవారం 7-4-64

తెల్ల జొన్నలు	48-00	50-00
చట్టి జొన్నలు	40-00	44-00
పచ్చ జొన్నలు	39-00	41-00
వరుపు	114-00	132-00
పెద్ద కందులు	72-00	75-50
ఎర్ర కందులు	65-00	72-75
పెసలు	64-00	72-00
మినుములు	64-00	68-00
సెనగలు	57-50	58-50
ఉలవలు	34-00	34-25
తెల్లం	54-00	64-00
మిర్చి	140-00	210-00
కొత్త చింతపండు	55-00	90-00
ఉల్లిగడ్డ	10-00	14-50
గోధుమలు	70-00	75-00
ఎర్ర గోధుమలు	88-00	—
శనుములు	53-00	55-00
నువ్వులు	110-00	125-00
యిలాతివలుకు	85-00	89-00
పెద్దయిలాతి	114-00	117-00
ఆముదాలు	60-00	63-50
వత్తిగింజలు	36-00	40-00
మామిడి	19-50	
పెద్ద కందిపప్పు	95-00	100-00
చిన్న కందిపప్పు	89-00	92-50
మినప పప్పు	90-00	93-00
పెసర పప్పు	90-00	98-00
సెనగ పప్పు	70-00	75-00
నిలిపెసగ పప్పు	80-00	81-00
అంక పప్పు	58-00	60-00
ధనియాలు	110-00	120-00
ఇలాతిశాయ	—	—

బొంబాయి మార్కెట్
మంగళవారం ఏప్రిల్ 7

పుదీన	90-00
పాదరసం	2100
కర్పూరం	30-00
లవంగాలు	295-00
మిరియాలు	
పేరుసెనగ పెద్దది	50-00
నీలం	51-25
కోరమాండల్ రెడి	52-75
అవిసె పెద్దవి	40-50
చిన్నవి	39-25
ఆముదాలు (మద్రాసు), పెద్దవి	34-25
	33-50
పేరుసెనగనూనె రెడి	19-70
అవిసె నూనె	16-15
ఆముదం మొదటరకం	17-00
రెండవ రకం	14-00
కొబ్బరినూనె	26-87
మిరియాలు	200-00

నగరంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 7 (పి టి ఐ)

ప్రపంచఆరోగ్య సంస్థ వార్షికోత్సవ సందర్భంలో ఇక్కడ బహిరంగ సమావేశంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరిపారు.

ఈ సమావేశానికి రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి శ్రీ ఎస్.ఆర్.వై. శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నిర్ణయించిన ఉయ వ్యాధిని గురించి హైదరాబాద్ మేయరు శ్రీ బనారసీలాల్ గుప్త, అమెరికా సహాయ కార్యక్రమం క్రింద ఆరోగ్య విద్యావలంటీరుగా నిర్ణయించబడిన శ్రీ పి.ఎల్. రిలీ ఉపన్యసించారు.

ఈ సంవత్సరం నిర్ణయించిన వ్యాస రచనా విషయంపైన ఉత్తమ రచనలను చేసిన ముగ్గురు బాలికలకు (విద్యార్థినులకు) ఆరోగ్యశాఖ మంత్రి బహుమతులు యిచ్చారు.

హైదరాబాద్-కర్నూలు మార్గం విద్యుదీకరణ ప్రతిపాదన త్రోసివేత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

హైదరాబాద్ - కర్నూలు రైలు మార్గాన్ని విద్యుదీకరించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం త్రోసివుచ్చిందని రైల్వే ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి శ్రీ కె. వెంకయ్యకు నేడు లోక్‌సభలో చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ ప్రతిపాదనను చేసింది.

ప్రస్తుతం, హైదరాబాద్ కర్నూలు రైలుమార్గంపై విద్యుదీకరణకన్నా, చౌకగాఅయ్యే చర్యల ద్వారా ప్రయాణపు సౌకర్యాలను పెంచాలని ఆయన అన్నారు.

రామమూర్తి నాయుడుపై కేసు

హైదరాబాద్, ఏప్రిల్ 7 (ఎ. ఎస్. ఎస్.):

హైదరాబాద్ మాజీ మేయరు శ్రీ రామమూర్తి నాయుడుపై మునిసిపల్ కార్పొరేషను ఎకౌంట్స్ ఎగ్జామినర్ శ్రీ గోపీకృష్ణన్ చేసిన ఫిర్యాదునుపరస్కరించుకొని భారతశిక్షాస్మృతి 351వ సెక్షను క్రింద కేసును నమోదుచేశారు. పోలీసు శాఖాధికారులుయఫ్.ఐ.ఆర్‌ను కూడా దాఖలు చేశారు.

మార్చి 31వ తేదీనాడుజరిగినస్థాయీ సంఘ సమావేశంలో శ్రీ నాయుడు కుర్చీని పైకెత్తి తనపైపుచూపుతూ దుర్భాషలాడినట్లుఫిర్యాదుదారుఆరోపించారు. కార్పొరేషను సభ్యులు నిర్ణయించిన ప్రయాణ భత్యంతదుస్సంఘటనకు కారణమైంది. నూరురూపాయలు ప్రయాణభత్యపు పరిమితిగానిర్ణయిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరుపై సంతకాలు చేయలేదని శ్రీ రామమూర్తి వాదించారు. శ్రీ నాయుడు దౌర్జన్య ప్రవర్తన కారణంగా తనవిధ్యుక్త విధులను నిర్వహించటానికి వీలులేక పోయిందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు.

గ్రీస్‌కు టర్కీ హెచ్చరిక

ఏథెన్స్ ఏప్రిల్ 7

సైప్రస్‌లోగల టర్కీ సైనిక విభాగంపై గ్రీక్ సైప్రియట్లు దాడి సలిపినట్లయితే టర్కీపైనే దురాక్రమణలు చేసినట్టుగా పరిగణించగల మంటూ టర్కీ గ్రీసును నేడు హెచ్చరించింది.

జూపిటర్

రోలింగ్ షట్టర్లు
ఇంజనీరింగ్ పనులు
1-7-378, బాకారం, హైదరాబాద్
ఫ్యాక్టరీ సి-28 వనస్థలీపురం.

ఇండియన్ డెటొనేటర్స్
లిమిటెడ్ రిజిస్టర్డ్ కార్యాలయం
"శేవక్భవన్", 1-2-593/1,
బోయిగూడ, హైదరాబాద్-29

మార్చివేయబడిన షరతులు. నిబంధనలపై 1-4-1964 తేదీనుంచి 5 సంవత్సరాల కాలానికి మేనేజింగ్ డైరెక్టరుగా శ్రీ ఎమ్. పరదరాజన్ గారిని తిరిగి నియమించడానికి అనుమతిని కోరుతూ కేంద్రప్రభుత్వానికి కంపెనీ ఒక దరఖాస్తు పంపుతున్నదని సభ్యులందరికీ బందుమూలముగా తెలియచేయడమైనది.

హైదరాబాద్ బోర్డ్ ఆదేశానుసారం,
తేదీ: 5-3-1964 ఎమ్ ఎస్. ధంధారె, కార్యదర్శి

వివాహ శుభవార్త!

ఆంధ్రప్రదేశ్ వైవాహిక సమాచార కేంద్రము. 21-4-628/1, హైదరాబాదు-2, తగిన వివాహసంబంధములను ఏర్పాటుచేయును. 15న.పై పోస్టేజి స్టాంపులు జతపరచి వ్రాయవలెను.

అమ్మకమునకు

ఖాళీ స్థలంతోసహా పికిందరాబాదులో ఆస్తి అమ్మకానికిగలదు. వైశాల్యం 4029 చ.గ. ఎస్టేట్ ఏజంట్లుకూడా కొనదగినది. వివరాలకు జస్వాలాల్, 65, సర్దార్ పటేల్ రోడ్, సికిందరాబాద్ (ఆర్-1197)

అత్యుత్తమమైనది తీసుకోండి...
సిర్పూర్ ఎక్స్‌ట్రా
బ్యాటరీ తీసుకోండి

మిగతావి ఆగిపోయిన తరువాత కూడా
అవి పనిచేస్తూనే ఉంటాయి

తయారీదారులు:
ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్
ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు
బ్రాంచీలు: బెంగుళూరు, కోయంబత్తూరు, సికింద్రాబాదు

మంచి రుచికి-సువాసనకు
ఎల్లప్పుడు వాడండి
లంసా
చాకోలేట్ టి
లాసా
స్పెషల్ టి
నీలగిరి టీ ఎంపోరియం
మొజంజాహి మార్కెట్
హైదరాబాదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
చిట్ టెండర్ నోటీస్

సీలువేయబడిన టెండర్లు రిజిష్టరు అయిన కంట్రాక్టర్లు గాని లేక పెద్దకంపెనీలనుండి దిగువ నుదహరించిన పనుల కొరకు తీసుకొనబడును.

వ. నెం.	పని పేరు	కంట్రాక్టు పొమ్ము	కంట్రాక్టు వద్దతి	ధరావతు డబ్బు	టెండర్ ఫారము ఖరీదు డబ్బు	పని పూర్తి చేయు కాలము
1.	ఖమ్మం జిల్లా హైదరాబాదు రాజమండ్రి రోడ్డుపై రైల్వే ఓవర్ బ్రిడ్జికి అప్రోచులను వేయుట	రూ. 6,00 000/-	ఎల్.ఎస్.	రూ. 15000/-	రూ. న.పై 27-54	ఒక సంవత్సరము.

1. టెండర్లు తి॥ 4-5-64 మధ్యాహ్నము గం॥ 3-00 (IST) తీసుకోబడి అదే దినము గం॥ 3-03 (IST) తెరువబడును.
2. టెండర్ల దస్తావేజు ఫారము వగైరాలు తి॥ 29-4-1964 నుండి 3-5-64 వరకు ఆఫీసు పనిచేయు కాలములో (సెలవు దినముల మినహా) పొందవచ్చును ఇట్టి డబ్బు బ్యాంక్ లేక ట్రెజరీ చలానాద్వారా చెల్లించవలెను యెట్టి పరిస్థితుల్లోనైన వాపసు యివ్వబడదు.
3. ఇన్‌కమ్‌టాక్సు సేలుటాక్సు సర్టిఫికెట్లు పొందిన కంట్రాక్టర్లు మరియు కంపెనీలే టెండర్లు దాఖలు చేయవచ్చును.
4. యం. డి. యస్. యస్. మరియు ఇండియన్ స్టాండర్డు కోడ్ ఆఫ్ ప్రాక్టీసు ననుసరించి పని పూర్తి చేయవలయును.
5. టెండరు దాఖలుచేయు ఫర్మ్‌లు తమరు పూర్తిచేసిన పనుల లిస్టు దాఖలు చేయవలయును.

ఇ. జి. కె. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీయర్
పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్, హనుమకొండ

నరముల బలహీనతవల్ల ఆరోగ్యం పోగొట్టుకొన్నవారికి విజ్ఞప్తి

కుర్రతనపు చేష్టలవలన లేక వయసు వచ్చినందువలన, నరముల బలహీనత కలిగిన యెడల, లేదా ఇతర కారణములవలన, వివాహ అర్హత కోల్పోయినట్లయిన మరియు ఇప్పుడు అనేక వైద్యములు చేయించి లాభము లేకపోయిన యెడల, నాటుమందులు వాడినప్పటికిని కూడా నశించిన శరీరము తిరిగి తమ పూర్వోన్నత శరీరము పొందలేనిచో చికాకు పడనవసరం లేదు.

ఈ రోజే విశ్రాంతిగా యున్న సమయంలో భారత దేశమున 18 సంవత్సరముల అనుభవములో పరిశోధన జరిపి ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ వై. హెచ్. రాజ్‌పుత్ R. M. P. (A. P. & B.S. (GOVT. REGD.) గారిని సంప్రదించి డాక్టర్ గారివై జానికంగా మరియు విద్యుత్ యంత్రములతోఅద్భుతమైన చికిత్సవలన కోల్పోయినవ్వనమును, పుంస్త్వం, పుష్టిని పొందగలరు. మీ కెట్టినంకోచము అవసరము లేదు.

దేశము నలుదిక్కులనుంచి, చిన్న పెద పట్టణములు మరియు గ్రామములనుంచి అనేక రకములైన వేలాదిప్రజలు. అందులో చాలా మంది వీదవాండ్రు కూడా విశేష లాభము పొందియున్నారు అందు వలన మీరు కూడా పై కారణములకు పాలైనచో, వెంటనే చికిత్స పొంది జీవితానందమును పొందండి.

స్త్రీ ఋతుసంబంధమైన అనేక బాధలు, జబ్బులు మరియు గుప్త [illegible] లు కూడ శ్రద్ధతో పరిశీలించి చికిత్స చేయబడును.

నోటు :— చికిత్స విషయములు చాలా రహస్యముగా ఉంచబడును.

"మేనేజర్" జగ్‌జీత్ డిస్పెన్సరీ స్థాపితము: 1953

న్యూ ఆగాపురారోడ్, దర్గాయూసుఫ్ సాహెబ్ వెనుక గాంధీ విగ్రహం దగ్గర. హైదరాబాద్

సంప్రదింపు వేళలు: ఉదయం 9 గం॥ నుంచి మ॥ 1; సా॥ 5 గం॥ నుంచి 8 గం॥ వరకు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
చిట్ టెండరు నోటీస్

దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిష్టరైన కంట్రాక్టర్ల, ప్రసిద్ధి వహించిన సంస్థల వద్దనుండి సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ల ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటలవరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానంగా దగలమెదరు సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును టెండర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడును.

వ.నం.	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తము	అగ్రిమెంట్ బాండ్ వ్రాయు సమయములో చెల్లించవలసిన సెక్యూరిటీధరావతు	పని పూర్తి చేయ వలసిన కాల పరిమితి	టెండరు పత్రములు ధర అమ్మకపు పన్నుతోసహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది	టెండరు పత్రము స్వీకరించు తేది
1.	హాస్టల్ బిల్డింగ్ నిర్మాణము ప్రభుత్వపాలీటెక్నిక్ మహబూబ్‌నగర్ జిల్లా	పూర్తి కంట్రాక్టు	రూ. 5210/	రూ. 5210/	ఒక సంవత్సరము	రూ. 14-28	13-4-64	7-4-64 నుండి 15-4-64	14-4-64
2.	ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ భవనముల నిర్మాణము-సంగారెడ్డి మెదక్ జిల్లా	"	రూ. 4083/	రూ. 4083/	"	రూ. 13-26	"	"	"

ప్లానులు స్పెసిఫికేషన్‌లతోసహా టెండరు పత్రములు దిగువ సంతకముచేసిన అధికారి కార్యాలయమునుండి అమ్మకపు పన్నుతోసహా రొక్కంగా చెల్లించి పై వ్రాయబడిన తేదీలలో అనగా పనిచేయు పిలోజ్జు నా ఉదయం 10-30 గంటలనుండి సాయంత్రము 5-00 గంటలవరకు పొందవచ్చును.

ఎం. బషీరుద్దీన్ అహమద్ ఖాన్
సూపరింటెండింగ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి.
మెదక్ సర్కిల్ హెడ్‌క్వార్టర్స్ హైదరాబాద్

రేపు సాయంత్రం 6 గంటలకు పారంభం!

ఎన్. టి. రామారావు, కృష్ణ కుమారి. రాజనాల

అజంతా సికింద్రాబాద్
నేడు 2 ఆటలు: 6.00, 9.30
శుక్ర, శని, ఆదివారాలలో 3 ఆటలు
2.45, 6.00, 9.30

"ఈసంవత్సరం రాష్ట్రపతి యోగ్యతాపత్రం పొందిన చిత్రం!"

విక్రమ్ ప్రొడక్షన్స్
అమరశిల్పి జక్కన్న
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత, దర్శకుడు: డి.యస్.రంగా
అశోక్: హైదరాబాద్
డిస్ట్రిబ్యూటర్: సికిందరాబాద్
నవయుగ

నేడు 3 ఆటలు: 2.30, 6.15, 9.30

20 వ వారం

విమర్శకులచే ప్రశంసింపబడి అవార్డు పొందిన చిత్రం

బాలూమూవీస్-
మోగామనసులు
నిర్మాత: మోదరాబాద్
దర్శకత్వం: కె. బాలచందర్
తప్పక చూసి తీరవలసిన చిత్రం
బసంత్: హైదరాబాద్

నేడు 3 ఆటలు: 2.30, 6.15, 9.30

గోధుమ విక్రయంలో ప్రభుత్వానికి 11 కోట్ల నష్టం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

1963-64 సంవత్సరంలో దిగుమతి చేసుకున్న గోధుమల విక్రయంపై ప్రభుత్వం భరించవలసిన వాణిజ్యనష్టం సుమారు 11 కోట్ల రూపాయలవరకు ఉండవచ్చునని భావిస్తున్నట్లు ఆహార శాఖా మంత్రి పారమెటరీ కార్యదర్శి శ్రీ ఎ ఎస్ మిండే లోక్‌సభలో నేడు చెప్పారు

గోధుమలను క్వింటాల్ 37.1 రూపాయలకే విక్రయించాలని ప్రభుత్వం బాహాటంగా తీసుకున్న నిర్ణయం వల్లనే యీ నష్టం సంభవించిందని అయన చెప్పారు.

ఇత్తెహాద్ ఎడిటర్‌పై ఆరోపణల ఖండన

ఢాకా, ఏప్రిల్ 7 (పి. టి. ఐ)

భిన్న వర్గాల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టినట్లు ప్రభుత్వం చేసిన ఆరోపణను, బెంగాలీ దినపత్రిక "ఇత్తెహాద్" ఎడిటర్ శ్రీతఫజ్జల్ హుసేన్ ఖండించారు

గత జనవరి నెలలో కల్లోలాలు జరిగినప్పుడు "ఇత్తెహాద్" పత్రిక ఒకసంపాదకీయం వ్రాసింది స్థానిక ముస్లిములు ఇతర ప్రాంతాల ముస్లిములు అని వర్గీకరించి భిన్న వర్గాలమధ్య వైషమ్యాలు కలిగించినట్లు "ఇత్తెహాద్" పై ప్రభుత్వం అభియోగం మోపినది. "ఇత్తెహాద్" పత్రిక ఇక ముందు సక్రమంగా వ్యవహరించగలదని హామీ ఇవ్వాలని, 25 వేల రూపాయల ధరావతు చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించింది దీనికి ఎడిటర్ శ్రీ హుసేన్ పక్షాన న్యాయవాది శ్రీ ఎ. బ్రోహి సమాధానం పంపారు సమాధానాన్ని స్థానిక పత్రికలు ప్రకటించాయి. కల్లోలాలకు పలుకుబడి కలిగిన ఒక వర్గం కారణమని సంపాదకీయంలో వ్రాసిన అభిప్రాయాన్ని సమాధానంలో సమర్థించారు.

లాంచి ప్రమాదంలో 23 మంది మృతి

అంకారా, ఏప్రిల్ 7 (ఎ. ఎఫ్. పి)

సెంట్రల్ టర్కీలోని సెహిరు యు [illegible] ఒక మోటారు లాంచి వరద నీటికి కొట్టుకొనిపోగా 23 మంది ప్రయాణీకులు మునిగి పోయారు.

పంజాబ్ శాసనసభ్యుడు శ్రీ రాంప్యారా అరెస్టు

కర్నల్, ఏప్రిల్ 7 (పి టి ఐ)

పంజాబ్ శాసనసభ్యుడు శ్రీ రాంప్యారా మరిముగ్గురిని నిన్న పోలీసులు అరెస్టు చేశారు

కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ ప్యారాసింగ్ కర్నల్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గుర్ దీప్ సింగ్ అనునిర్బంధంలో వుంచారని, కొట్టారని గాయపరిచారని, అనేక ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ల క్రింద వారిని అరెస్టుచేశారు.

నగర్ సుధార్ సభ మొన్న రాత్రి ఇక్కడ ఏర్పాటుచేసిన సభలో శ్రీ రామ్ప్యారా శ్రీ ప్యారా సింగ్ పేరును దూషణ పూర్వకంగా పేర్కొన్నారట ఇందుకు శ్రీ గురుదీప్ సింగ్ అభ్యంతరం తెలిపారు తర్వాత శ్రీ రాంప్యారా దూషణధోరణి మాటలను మార్చాలని శ్రీ ప్యారాసింగు ప్రయత్నించారు.

ఈ స్థితిలో ప్రేక్షకులలో కొందరు ప్యారాసింగును బయిటికి లాగికొట్టారని అక్కడి నుండి దగ్గరలోన్న ఒక పోలీసుకి శ్రీ ప్యారాసింగును తీసుకొని పోయినట్లు ఫిర్యాదు అందగానే పోలీసులు వచ్చి అయన్ను వదిలించారని తెలుస్తున్నది.

అరెస్టయిన వారిలో ఒక పత్రికా రచయిత రాంప్యారా బావమరిది కూడా వున్నారు

రాంప్యారా కుమారుడు, నగర్ సుధార్ సభ కార్యదర్శిపై కూడా అరెస్టు వారెంటు జారీచేశారని తెలుస్తున్నది

గత ఏడాది జూలైలో రాంప్యారాను చంపడానికి దౌర్జన్యం జరిపినట్లు ఆరోపణ జరిగింది.

ఈ విషయంలో ఒక క్రిమినల్ కేసు మీరట్ కోర్టులో విచారణలోవుంది.

పంజాబ్ ముఖ్యమంత్రి ప్రతాప్ సింగు కైరాన్ మరికొందరిపై రాంప్యారా చేసిన మరో ఫిర్యాదు కూడా మీరట్ కోర్టులో విచారణలో వుంది.

మావో ఆరాధన

కలకత్తా, ఏప్రిల్ 7 (రాయిటర్)

చైనాలో మావో సేటుంగ్‌ను విగ్రహం మాదిరి ఆరాధిస్తుంటారని, మావో భజన చేస్తేనేగాని అక్కడ కమ్యూనిజంలో విశ్వాసం ఉన్నట్టు గుర్తించరని ఇజ్వెస్తియా పత్రిక నిన్న రాత్రి ప్రచురించిన ఒక లేఖలో వెల్లడైనది.

ఉజ్బెకిస్తాన్ కమ్యూనిస్టుపార్టీ అధికారి శ్రీ ముర్జయేవ్ పై లేఖను వ్రాశారు.

"మార్క్సిస్టులందరిలోకి మావో అగ్రగణ్యుడు"గా చెలామణి అవుతారు పిటన్నింటిని మించిన విషయం మరొకటి ఉంది.

మావో సేటుంగు అంతటి మహాకవి మరొకడు లేడని చైనాలో అంటారు అక్కడ ప్రతివాడూ మావో పద్యాలను కంఠస్థం చెయ్యాలని అధికారులు "సలహా" ఇస్తుంటారు అనికూడా వ్రాశారు.

వ్యాగన్లను నిర్మించే వర్క్‌షాపు స్థాపనకు రెల్వేశాఖ యోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 (పి. టి ఐ)

రైల్వే మంత్రిత్వశాఖ యాజమాన్యాన వ్యాగన్లను నిర్మించే ఒక వర్క్‌షాపును నలకొల్పాలని యోచిస్తున్నట్లు ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు లోక్‌సభలో శ్రీ టి. వి. యాదవ్ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు

వ్యాగన్లు నిర్మించే వర్క్‌షాపు స్థాపన విషయమై సమగ్రంగా పరిశీలించి. పథకాన్ని రూపొందించడానికిగాను ఒక సీనియర్ ఆఫీసర్‌ను నియమించినట్టు రైల్వే ఉపమంత్రి చెప్పారు వర్క్‌షాపును ఎక్కడ నిర్మించాలనే విషయాన్ని కూడా సీనియర్ ఆఫీసర్ నిర్ణయిస్తారు.

జమ్మూ సమీపగ్రామంపై పాక్ ముఠా దాడి: పశువుల అపహరణ

జమ్మూ, ఏప్రిల్ 7 (పి.టి ఐ)

రాంగఢ్ సరిహద్దులోని కోలార్ గ్రామంలోకి పాయి ధులైన పాకిస్తానీలు ఈ నెల 4వ తేదీన అక్రమంగా ప్రవేశించినట్టు తెలుస్తున్నది.

వారు కొంత పేరు శాల్పులు జరిపి పశువులను అపహరించి పాకిస్తాన్ ప్రాంతానికి తప్పించుకు పోయారు.

టిబెట్ కాందిశీకుల పునరావాసానికి స్విట్జర్లాండ్ పథకాలు

బెర్న్, ఏప్రిల్ 7 (రాయిటర్)

భారత దేశంలోని టిబెటన్ కాందిశీకులకు ఉపాధి కల్పించడానికిగాను స్విట్జర్లాండ్ ప్రభుత్వం రెండు పథకాలను అమలు జరుపుతుంది.

పదిహేనుమంది కాందిశీకులవరకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి ఒక పథకం అమలుజరుగుతుంది. టిబెటన్ కాందిశీకులు ఉన్న మూడు కేంద్రాలలో తివాచీలు నేయడానికి ఏర్పాటుచేస్తారు. సహకార పద్ధతులపై ఈ సంస్థల నిర్వహణ జరుగుతుంది. స్విస్ ప్రభుత్వంవడ్డీ లేకుండా ఈ సంస్థలకు రుణం ఇస్తుంది. మూడు లేక ఐదు సంవత్సరాలలో తివాచీల నేత కేంద్రాలు తమంతట తాము నిర్వహించుకొనే స్థితికి వస్తాయి.

టిబెటన్ కాందిశీకులువ్యవసాయ రంగంలో స్థిరపడేటట్టుసహాయంచేయడానికి రెండవ పథకాన్ని రూపొందించారు భూములను ఎలా సేద్యం చేసుకోవడం, పశువులను ఎలా సంరక్షించుకోవడం, ట్రాక్టర్లు, మరబాగళ్లు మొదలైన యాంత్రిక పాదనాలను ఎలా ఉపయోగించడం మొదలైన విషయాలను స్విస్ నిపుణులు కాందిశీకులకు బోధిస్తారు.

టిబెటన్లు భారతీయ ఆర్థికవ్యవస్థలో కలిసిపోయి, జీవించేటట్టు పథకాలను అమలు జరపవలసి ఉంటుందని నేడు ఇక్కడ వెలువడిన ఒక అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

జకార్తా సమావేశానికి భారత ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఏప్రిల్ 10వ తేదీనుండి జకార్తాలో జరిగే ఆసియా-ఫ్రికా రాజ్యాల మహాసభ సన్నాహక సమావేశానికి భారత ప్రతినిధివర్గం నాయకుడుగా సర్దార్ స్వరణ్ సింగ్ వెడతారు.

అరబ్ రిపబ్లిక్‌లో భారతరాయబారి ఆజిమ్ హుసేన్ ప్రత్యామ్నాయ ప్రతినిధిగా ఉంటారు.

విదేశాంగశాఖలో సీనియర్ అధికారులు వి.సి. త్రివేది. ఐ.జె. బహదూర్ సింగ్ కూడా ఈ ప్రతినిధి వర్గంలో సభ్యులు.

ఏప్రిల్ 8వాడుక ప్రతినిధివర్గం జకార్తాప్రయాణమవుతుంది.

నాగాలాండ్ పరిస్థితిపై నెహ్రూతో షిలు ఆవో చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 (పి. టి. ఐ)

నాగాలాండ్ ముఖ్యమంత్రి శ్రీ షిలు ఆవో ఇవ్వాళ ప్రధాని నెహ్రూను కలుసుకొని నాగాలాండ్ పరిస్థితిని గురించి ఆయనతో సంభాషణలు జరిపారు. శ్రీ షిలుఆవో, హోంశాఖమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాను శ్రీ లాల్ బహదూర్ శాస్త్రినికూడా కలుసుకున్నారు.

నాగాలాండ్‌లో వరిపాలనా సౌలభ్యం దిని ఏర్పరచే విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సమాలోచనలు జరుపటానికి శ్రీ షిలు ఆవో ఇక్కడికి ముఖ్యంగా వచ్చినప్పటికి, కేంద్ర మంత్రులతో ఆయన జరిపిన చర్చలు నాగాలాండ్‌లో శాంతి భద్రతల పరిస్థితులకు రాజకీయ విషయాలుకూడా విస్తరించినట్టు తెలుస్తుంది.

అజ్ఞాతంగా ఉన్న నాగావిద్రోహులతో సద్రదింపులు జరపటానికి శాంతి సంధానాన్ని నెలకొల్పాలని జాప్టి స్టుచర్చి నైకొనిన నిర్ణయ వివరాలు, నాగా విద్రోహులతో శాంతి సంప్రతింపులు జరిపే ప్రతిపాదనను బజరు నాగాలాండ్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం యొక్క ఉదంతం కూడా ఆయన కేంద్ర మంత్రులకు వివరించినట్టు తెలుస్తుంది

హోమ్ మంత్రుల సమావేశం

(1వ పేజీ తరువాయి)

యంత్రాంగాన్ని ఏర్పరచాలని నందా చేసిన ముఖ్యసూచన నొకదానిని హాబీబుల్లా అంగీకరించారు. అయితే ఈ యంత్రాంగం వివరాలు తెలుపలేదు.

తొలి ప్రసంగాలు

ఈ చర్చలలో భారత ప్రతినిధి వర్గానికి కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ నందా. పాక్ ప్రతినిధి వర్గ విదేశీయాంగ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ హాబీబుల్లా ఖాన్ నాయకత్వం వహిస్తున్నారు.

పాక్ హోమ్‌మంత్రి శ్రీ నందాను హోమ్‌మంత్రిత్వశాఖ కార్యాలయంలో కలుసుకొన్నారు అంతట వారిరువురు విదేశ వ్యవహారాలశాఖ కార్యాలయానికి వచ్చారు. ఈ కార్యాలయంలోని సమావేశ మందిరంలోనే తర్వాత జరుగుతున్నాయి.

శ్రీ నందా వాయకత్వాన ఉన్న భారత ప్రతినిధి వర్గంలో అస్సామ్ ముఖ్యమంత్రి శ్రీ చాలిహా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ జి. పార్థసారథి, హోమ్ శాఖ కార్యదర్శి శ్రీ విశ్వనాథం, కామన్వెల్త్, వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ పి ఝా సభ్యులు

విదేశ వ్యవహారాల హోం, పువరావాన మంత్రిత్వశాఖలు, అస్సాం, పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు భారత ప్రతినిధి వర్గానికి సలహాదారులుగా తోడ్పడతారు.

11 మంది సభ్యులతో కూడి పాక్ ప్రతినిధి వర్గంలో మూడు పాకిస్తాన్ ఆర్థికమంత్రి అజీజుల్ రహమాన్. భారత దేశంలోని పాక్ హైకమిషనర్ అల్తాఫ్ హుసేన్. దేశీయాంగ విదేశాంగ శాఖల ఉన్నతాధికారులు సభ్యులు.

ఉదయం సమావేశం రెండు గంటల 15 నిముషాలసేపు కొనసాగింది. మధ్యాహ్నపు సమావేశం సుమారు రెండుగంటలపాటు సాగినది.

పాక్ ప్రతినిధి వర్గానికి ఆదరపూర్వకంగా స్వాగతంచెబుతూ, ఉభయ దేశాలమధ్య స్నేహ, సహకారాలను సుహృద్భావపూర్వకమైనసంబంధాలను పెంపొందించాలనే లక్ష్యంతో గతంలో సంభవించిన చిక్కులను విస్మరించాలని ఆశాజనకమైన భవిష్యత్తులోకి దృష్టి సాధించాలని భారత హోమ్ మంత్రి శ్రీ నందా అన్నారు.

సమానత్వం, సార్వభౌమ్యప్రతిపత్తి పరస్పర గౌరవం ప్రయోజనాల ప్రాతిపదికపై సంబంధాలను దృఢపరుచుకోవాలని ఆయన అన్నారు.

నేడు నిర్వహించవలసిఉన్న కర్తవ్యం "అత్యంత ప్రధానమైనది" అని భవిష్యత్తులో ఉభయదేశాల సంబంధాలు, ప్రజల సుఖశాంతులు చాలావరకు ప్రస్తుత చర్చలపైనే ఆధారపడి ఉన్నాయనడంలో అతిశయోక్తిలేదని శ్రీ నందా అన్నారు.

తూర్పు పాకిస్తాన్ నుండి మూకుమ్మడిగా అల్పసంఖ్యాక వర్గాలు తరలిరావడాన్ని ప్రస్తావిస్తూ వారందరి పునరావాసం ఎంతటి బృహత్తర విషయమో ఆయన వివరించారు. శరణార్థుల రాకవల్ల కొన్ని వరిణామాలు అనివార్యమని ఆయన అన్నారు. కేవలం ఎంతమంది వచ్చారన్న సంఖ్యావివరాలకంటే విస్తృత సంఖ్యలో ప్రజలకు కలిగిన నిరాశా నిస్పృహలు, దుర్భరపరిస్థితులు, అమానుషమైన బాధలకు, ఆస్థిపాస్తుల నష్టానికి గురైవారని శ్రీ నందా అన్నారు.

సింకియాంగ్ మైనారిటీలపై పెకింగ్ హింసాకాండ

కజక్ కమ్యూనిస్టు ప్రముఖుని విమర్శ

మాస్కో, ఏప్రిల్ 7 (రాయిటర్)

సింకియాంగు రాష్ట్రంలో ఒక అల్పసంఖ్యాక వర్గాన్ని నిర్మూలించాలని చైనా యత్నిస్తున్నదని సోవియట్ మధ్యాసియా రిపబ్లిక్ అయిన కజక్ కమ్యూనిస్టు ప్రముఖుడొకరు విమర్శించారు. అట్టి పరిస్థితిలో అల్పసంఖ్యాకవర్గం ప్రజలు సోవియట్ యూనియన్‌కు తరలి రావడాన్ని ఆయన సమర్థించారు.

సింకియాంగు రాష్ట్రంలో ఉయిగర్స్ అనే తెగ ముస్లిములు 80 లక్షల మంది ఉన్నారని, వారిని చైనీస్‌లో కలిపివేయాలని పెకింగు ప్రభుత్వం నిర్బంధ చర్యలను అమలు జరపుతున్నదని ఆయన వివరించారు.

కె. కె. కురూమ్యరోవ్ అనే ప్రముఖుడు కజక్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీలో ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

"కజకస్తాన్ స్కోయా ప్రవదా" పత్రిక ఈ ప్రసంగాన్ని ప్రకటించింది.

అల్జీర్స్ సభలో చైనీస్ ప్రతినిధుల దుర్వర్తన

మాస్కో, ఏప్రిల్ 6

అల్జీర్స్‌లో ఇటీవల జరిగిన ఆఫ్రికా-ఆసియా సమైక్యతా మహాసభలో పాల్గొన్న సోవియట్ ప్రతినిధి బి. గఫురోవ్ నేడుఇక్కడ ఒక పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ చైనాప్రతినిధులు కేవలం "గుండాలు"గా వ్యవహరించారని, నాజీలలాగా జాత్యహంకారవిధానాన్ని ప్రచారం చేయడానికి కృషి చేశారని చెప్పారు.

చైనీయుల నెవ్వరూ పట్టించుకోలేదని, వారు పూర్తిగా ఏకాకులై పోయారని శ్రీ గఫురోవ్ అన్నారు.

ఈసారి ఆఫ్రికా-ఆసియా సమైక్యతా మహాసభను పెకింగ్‌లో జరుపవలసిందిగా చైనా ఇచ్చిన ఆహ్వానాన్ని మహాసభ త్రోసిపుచ్చి ఘనాలో జరుపడానికినిశ్చయించిందని కూడా ఆయన తెలిపారు.

చైనా దుస్సాహసవాదం, సంకుచిత జాతీయవాదం తూర్పు యూరప్ సోవియట్ యూనియన్‌కే గాక అమెరికా ఇంకా అభ్యుదయాన్ని కాంక్షిస్తున్న ప్రజలందరికీ ప్రమాదకరంగా పరిణమించగలదని కూడా ఆయన అన్నారు.

దేశాభ్యున్నతికై ఇంగ్లీషు కొనసాగడం అవసరమని కుంజ్రూ

హైదరాబాద్, ఏప్రిల్ 6 (పి.టి ఐ)

దేశంపురోభివృద్ధి జెందాలంటే ఇంగ్లీషు భాషను కొనసాగించటం అవసరమని ఇవ్వాళ పండిత్ హెచ్. ఎన్. కుంజ్రూ ఇక్కడ చెప్పారు.

అంజుమనె-తరక్కి, ఉర్దూ ఆయన గౌరవార్థం ఇవ్వాళ సాయంత్రం యిక్కడ ఏర్పాటుచేసిన సన్మానసభలో శ్రీ కుంజ్రూ ఉపన్యసిస్తూ ఆధునిక ప్రపంచ సాంకేతిక విజ్ఞానాభివృద్ధితోపాటు ప్రతి ఒక్కరు పురోగమించటానికి ఇంగ్లీషు భాష తెలిసి ఉండటంఅత్యంతావసరమన్నారు.

అఖిలభారత అంజుమనె - తరక్కి. ఉర్దూ అధ్యక్షుడు శ్రీ కుంజ్రూ, హిందీ ఉర్దూ భాషలు మాట్లాడే ప్రజలుయింకా సన్నిహితంగా దగ్గరకు వచ్చి రెండు భాషలలోను గ్రంథాలు ప్రకటించాలని కోరారు.

ఈ చర్య జాతీయ సమైక్యతను రూపొందించటంలో ప్రకృష్ట స్థానం వహిస్తుంది.

ఉర్దూ భాషకు కూడా ప్రాంతీయ భాషతోపాటు సమానమైన హోదాను రాష్ట్ర ప్రభుత్వం యిస్తున్నందుకు శ్రీ కుంజ్రూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందించారు. ఇతర రాష్ట్రాలు కూడా ఈ మార్గాన్ని అనుసరించాలని ఆయన కోరారు.

హిందీ ఉర్దూ భాషల మధ్యన వైరం లేదని ఆయన చెప్పారు అన్ని భాషలు క్రమాభివృద్ధి జెందటానికి విపులమైన అవకాశాలు ఉన్నాయి.

ఆకాశవాణి, వార్తాపత్రికలు ఉపయోగిస్తున్న హిందీ ఉర్దూ భాషను ఆయన విమర్శించారు. వార్తాపత్రికలు, రేడియో ప్రజలతోనన్నిహిత సంబంధాలు కలిగించే సాధనాలని ఆయన వాటిని అభివర్ణిస్తూ తేలిక భాషను ఉపయోగించకపోతే ప్రజలకు అర్థంకాదని చెప్పారు,

ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలలో ప్రత్యేకంగా పాఠశాలలో ఉర్దూబోధనను ప్రవేశపెట్టటానికి. అంజుమనె చేసిన కృషిని ఆయన సంగ్రహంగా వివరించారు.

ప్రారంభంలో అంజుమనేరాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీహబిబుల్ రహమాన్ శ్రీ కుంజ్రూకు స్వాగతం చెపుతూ స్థానిక అంజుమనె శాఖ నిర్వహించినకృషిని వివరించారు.

నగదు చెల్లింపు ఇంకా సులభ వాయిదాలపై
మెరిట్ * కుట్టు మిషన్లు ఫ్యాను
* సింగర్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ట్రేడ్ మార్కు.
ఓరియంట్ రాయల్స్ ఫ్యాన్లు రీటా కుట్టుమిషన్లు
(నూతనంగా ప్రవేశపెడుతున్న)
"సిమాన్ ఆర్ట్ నిట్టర్"
భారతదేశంలో మొట్టమొదటి ఆటోమెటిక్ నిట్టింగ్ (పోత) మిషను
సంప్రదించండి.
స్వస్తిక్ కమర్షియల్ కార్పొరేషన్
353-/18, రాష్ట్రపతిరోడ్డు-సికిందరాబాద్. (ఆం.ప్ర)
Sc 1265

ఈనాటి ఉత్తమ విలువైన టీ

మూడిస్ టీ
వల్ల
మీ సొమ్ముకు తగిన విలువ లభించును

10 4-64 న మధ్యాహ్నం 12-30 గంటలకు విడుదల!

మనోహర సంగీతం. అద్భుతమైన ఇంద్రజాలం. అపూర్వ సాహస దృశ్యాలతో పంచరంగుల [illegible]. తనివితీరని శృంగారాలు, అవేగమయ కథా సంవిధానం వెలార్చిన అపూర్వ అత్యున్నత వినోద గాథ.....

హోమీవాడియా సమర్పించు

చార్ దర్వేష్
(ఈస్ట్‌మన్ కలర్)
(బసంత్ వాడియా బ్రదర్స్ నిర్మాణము)

సంగీతం:
జి. యస్. కోహ్లీ

తా॥ ఫిరోజ్ ఖాన్,
సయిదాఖాన్,
నాజ్
ముఖ్రి,
రత్నమాల,
జీవన్ కళ.
అమర్ నాథ్,
సుందర్.
బి.యం. వ్యాస్

జమరుద్
ఎయిర్ కండిషన్డ్-హైదరాబాద్
నటరాజ్
సికిందరాబాద్
ఏప్రిల్ 10, 11, 12 తేదీలలో
రోజు 4 ఆటలు:
12-30. 3-30, 6-30. 9-30
అడ్వాన్స్ బుకింగు పగలు 12-30 నుంచి 1-30 మధ్య తిరిగి మామూలు ఆటల సమయాల లోను రెండుథియేటర్లలో గలదు.

ఇంా: సాదియా-బ్రారంగాబాద్
— కపూర్ చంద్ బ్రదర్స్ రిలీజ్ —

హైవేసు డిపార్టుమెంటు

చిన్న పెండరు నోటీసు

1964-65వ సంవత్సరపు హైవేసురోడ్లు మెయింటెనెన్సు పనులకు గాను గుంటూరు డివిజనల్ ఇంజనీరుగారిఆఫీసులో 30-4-64 తేదీ సాయంకాలము గంటల వరకూ సీల్డుపేసిన పెండర్లు తీసుకొనబడును.

పెండరు ఫారము వెల రు 5-10 డివిజనల్ ఇంజనీరుగారి పేర చెల్లించిన చలానాను జతపరచిన అప్లికేషనును ఆఫీసులో ఇచ్చి పెండరు ఫారములు పొందవచ్చును.

ఈ డబ్బును "Highways Suspense III other remittances" పద్దుకు జమకట్టవలయును పెండరు ఫారములు ఆఫీసు పనిచేయు అన్ని రోజులలో 20-4-64 తేదీనుండి 29-4-64వ తేదీవరకు ఇవ్వబడును.

పనుల వివరములు. చెల్లించవలసిన ధరావతు సొమ్ము వివరములు గుంటూరు హైవేసు డివిజనల్ ఇంజనీరుగారి ఆఫీసునుండి గాని, గుంటూరు డివిజను అసిస్టెంటు ఇంజనీర్లు సూపరువైజర్ల ఆఫీసులనుండిగాని తెలుసుకొనవచ్చును.

సం॥ ఎ. నాగోజిరావు
డివిజనల్ ఇంజనీరు, హైవేసు, గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టరు కార్యాలయం ప్రకటన

ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు 1964 జూన్‌లో దిగువపేర్కొన్న కాంపిటెన్సీ సర్టిఫికటు పరీక్షలు నిర్వహిస్తుంది. ప్రవేశం అనుమతించబడిన అభ్యర్థులకు ముందుగానే పరీక్ష తేదీలు, సమయానికి సంబంధించిన వివరాలు వ్యక్తిగతంగా తెలియజేయబడతాయి.

1. ఎలక్ట్రికల్ సూపర్ వైజర్లు (ఐచ్ఛికం. ఎలక్ట్రికల్ యుటిలైజేషన్)
2 ఎలక్ట్రికల్ సూపర్ వైజర్లు (ఐచ్ఛికం. మైన్స్ ఇన్‌స్టాలేషన్స్)
3 ఎలక్ట్రీషియన్లు.
4 వైర్మెన్

పైన పేర్కొన్న మొదటిపరీక్ష మూడవపరీక్ష ఇంగ్లీషు. తెలుగు.హిందీ, ఉర్దూ భాషలలో హైదరాబాదు అనంతపురం. కాకినాడ కేంద్రాలలో జరుగుతాయి రెండవ పరీక్ష ఒక్క ఇంగ్లీషులో మాత్రమే కొత్తగూడెంలో జరుగుతుంది

వైర్మెన్ పరీక్ష ఇంగ్లీషు తెలుగు హిందీ. ఉర్దూ భాషలలో అనంతపురం కాకినాడ హైదరాబాదు విజయవాడ కేంద్రాలలో జరుగుతుంది.

దరఖాస్తు ఫారాలను, ఇతర వివరాలను ఈ కార్యాలయం నుంచి లిఖిత పూర్వకంగా కోరి ఉచితంగా పొందవచ్చు.

ఈ పరీక్షలలో ప్రవేశం నిమిత్తం దరఖాస్తులను సక్రమంగా పూరించి 1964 ఏప్రిల్ 25వ తేదీనాటికి ఈ కార్యాలయానికి అందజేయాలి.

పరిగణించబడిన విశ్వవిద్యాలయాలు. సంస్థలనుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా పొంది మైన్స్ ఇన్‌స్టాలేషన్స్‌లో రెండు సంవత్సరాల ప్రత్యక్ష అనుభవం గడించినవారు ఎలక్ట్రికల్ సూపర్ వైజర్ల పరీక్ష (మైన్స్ ఇన్‌స్టాలేషన్స్) మినహాయింపుకొరకు తమ దరఖాస్తులను నిర్ణీత ఫారాలలో ఏప్రిల్ 1964 మే 15వ తేదీన కానీ అంతకు పూర్వంకానీ దాఖలు చేయాలి దరఖాస్తు ఫారాలను ఈ కార్యాలయం నుంచి లిఖితపూర్వకంగా కోరి ఉచితంగా పొందవచ్చు ఇటువంటి అభ్యర్థులు 1964 జూన్‌లో కమిటీ ముందు ఇంటర్వ్యూకు హాజరుకావాల్సి వుంటుంది

(సం) ఆర్. సీతారామరాజు
లైసెన్సింగ్ బోర్డు కార్యదర్శి

Printed by K R Pattabhiram, B A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal. Editor: Gora Sastry.